ప్రజాశక్తి

ఆదివారం 6 ఆగష్టు 2023 8 పేజీలు




ప్రకాశం బాపట్ల

నేడు 'గుండ్లకమ్మ'కు చంద్రబాబు రాక

- అక్కడే బహిరంగ సభ
- ప్రాజెక్టుల పట్ల నిర్లక్ష్యంపై యుద్ధభేరి కార్యక్రమం
- ఏర్పాట్లను పరిశీలించిన టిడిపి ఉమ్మడి జిల్లా నేతలు




ఏర్పాట్లను పరిశీలిస్తున్న టిడిపి ఉమ్మడి ప్రకాశం జిల్లా నేతలు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలు, నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంపై తెలుగుదేశం పార్టీ యుద్ధభేరి పేరుతో రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమం చేపట్టింది. తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు జిల్లాను ఒక యూనిట్‌గా తీసుకుని ప్రాజెక్టులను సందర్శిస్తున్నారు. అందులో భాగంగానే ఆయన ఆదివారం నాడు గుండ్లకమ్మ ప్రాజెక్టును సందర్శించనున్నారు. దెబ్బతిన్న గేట్లను ఆయన పరిశీలించనున్నారు. అనంతరం రైతులతో మాట్లాడే కార్యక్రమాల వంటివి ఏర్పాటుచేశారు. రైతులతో బహిరంగసభ కూడా నిర్వహిస్తున్నారు. ఇందుకోసం ఉమ్మడి ప్రకాశం జిల్లా నేతలు వారం రోజులుగా ఏర్పాట్లపై దృష్టి సారించారు. ప్రాజెక్టును సందర్శించారు. జన సమీకరణపైనా దృష్టి పెట్టారు. ప్రాజెక్టు సమీపంలోని గ్రామాల నుంచి రైతులను, నిర్వాసితులను, మత్స్యకారులను సభకు తరలించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బిఎన్ విజయకుమార్ ప్రత్యేకంగా ఇదే పనిలో ఉన్నారు. శనివారం సాయంత్రం పార్టీ నేతలు మరోసారి ప్రాజెక్టు వద్దకు వెళ్లి చంద్రబాబు పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు.

గుండ్లకమ్మ ప్రాజెక్టు వాస్తవ పరిస్థితి..

ప్రాజెక్టు నిర్వహణను పాలకులు పూర్తిగా గాలికి వదిలేశారు. సంక్షేమ పథకాలు తప్ప ఇతర శాఖలపై రాష్ట్ర ప్రభుత్వానికి దృష్టి లేదనడానికి గుండ్లకమ్మ ప్రాజెక్టు ఉదాహరణగా చెప్పొచ్చు. ప్రాజెక్టుల నిర్వహణ కోసం నిధులు ఇవ్వడం.. అవసరమైన పనులు చేపట్టడం వంటివి గతంలో ▶ 2లో

ఏసీబీ వలలో యడవల్లి విఆర్ఒ

రూ.5 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ వైనం



పట్టుబడ్డ విఆర్ఒ

ప్రజాశక్తి-రాచర్ల

రూ.ఐదు వేలు లంచం తీసుకుంటూ విఆర్ఒ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డ ఘటన రాచర్లలో శనివారం జరిగింది. పల్నాడు జిల్లా, నాదెండ్ల మండలం, గణపవరం గ్రామానికి చెందిన గజ్జా శంకర్ రాచర్ల మండలం యడవల్లి గ్రామ ఇలాఖాలోని తన పొలం పట్టాదారు పాసుపుస్తకం కోసం యడవల్లి విఆర్ఒ పిక్కిలి వెంకటేశ్వర్లు వద్దకు సంవత్సరకాలంగా తిరుగుతున్నారు. పాస్ బుక్ కావాలంటే రూ.25 వేలు ఇవ్వాలని వీఆర్వో డిమాండ్ చేశారు. శంకర్ అంతఇచ్చుకోలేనని రూ.15 వేలు ఇస్తానని ఒప్పందం కుదుర్చుకున్నారు. ఒప్పందం ▶ 2లో

చినగంజాం, బల్లికురవ ఏఈల సస్పెన్షన్

కలెక్టర్ ఆదేశం 4లో

సనాతన ధర్మమా.. సమాన ధర్మమా.?

ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి 5లో

నేడు 'గుండ్లకమ్మ'కు చంద్రబాబు రాక

(మొదటిపేజీ తరువాయి)

జరిగేవి. ఇప్పుడా పరిస్థితి లేదు. అన్ని శాఖలను పూర్తిగా వదిలేశారు. కొన్ని శాఖల్లో ఉండే ఓఅండ్‌ఎం విభాగం కూడా గల్లంతయ్యింది. ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ పేరుతో ఈ విభాగం ఉండేది. మరమ్మతులు వంటివి కీలకంగా ఈ విభాగం ద్వారా నడిచేవి. దీంతో ప్రాజెక్టులే కాకుండా ఇతర ప్రజా ఆస్తులు ఎలా ఉన్నాయి? ఏమవుతున్నాయి? అనేది గుర్తించే పరిస్థితి లేదు. తాగునీటి పథకాల మోటార్లు పోతే వదిలేస్తున్నారు. ఫిల్టర్ బెడ్లు పోతే పట్టించుకోవడం లేదు. ఎత్తిపోతల పథకాల మోటార్ల పరిస్థితీ ఇదే. నిర్వహణ లోపాలతో చాలా తాగునీటి పథకాలు కూడా మూతపడుతున్నాయి. ఇప్పుడు గుండ్లకమ్మ వంతు వచ్చింది. 2009 ఎన్నికలకు ముందు అప్పటి సిఎం వైఎస్ దీన్ని ప్రారంభించారు. అప్పటి నుంచీ గేట్లపై దృష్టి లేదు. తుప్పు పట్టాయి. చాలా వరకూ దెబ్బతిన్నాయి. వాటికి అవసరమైన మరమ్మతులు, నిర్వహణ మధ్యలో జరగలేదు. గాలికి వదిలేశారు. కోట్లాది రూపాయలు వెచ్చించి కట్టిన ప్రాజెక్టును ఇలా చేశారు. గేట్లన్నీ తుప్పుపట్టాయి. నీటిని ఆపే పరిస్థితి లేదు. వర్షాలకు ఎగువ నుంచీ భారీగా నీరు రావడంతో గతేడాది ఆగస్టులో మూడో నెంబరు గేటు కొట్టుకుపోయింది. అంతకుముందే 6,7 గేట్లు కూడా దెబ్బతిన్నాయి. మూడో నెంబరు గేటు వరద నీటికి కొట్టుకుపోవడంతో నీరంతా దిగువకు వెళుతోంది. ఏంచేయాలో దిక్కుతోచని స్థితిలో అధికారులు వాటికి తాత్కాలికంగా రేకులు పెట్టి నీటిని ఆపారు. 6, 7 గేట్లకు మరమ్మతులు చేపట్టారు. కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వనందున పనులను మధ్యలోనే ఆపేశారు. ఇటీవల బిల్లులు ఇవ్వడంతో పనులు మొదలు పెట్టారు. అయితే మూడో నెంబరు గేటుకు ఇంకా మరమ్మతులు చేయలేదు. తాత్కాలికంగా చేసిన ఏర్పాట్లతోనే నీరు కొంతమేరకు ఉంది. పూర్తిగా గేటు పెట్టాలి. ఇందుకోసం ఐదారుసార్లు టెండర్లు పిలిచారు. ఎవరూ రాలేదు. రూ.58 లక్షలతో ఈ పనులు చేపట్టేందుకు అంచనాలు వేశారు. మూడో గేటు పనులు చేపట్టాల్సి ఉంది. మిగిలిన 12 గేట్లు కూడా రిపేరు చేయాల్సి ఉంది. తుప్పుపట్టి పోయాయి. సకాలంలో గేట్లకు రంగులు వేయడం, వాటి నిర్వహణపై దృష్టి సారించినట్లయితే ఈ స్థాయిలో దెబ్బతినేది కావు. నిధుల విడుదలలో జాప్యం కూడా సమస్యగా మారింది. మంత్రి అంబటి రాంబాబు గతంలో ప్రాజెక్టును సందర్శించారు. వెంటనే గేట్ల మరమ్మతులు చేపట్టి సాగర్ నీటితో గుండ్లకమ్మను మళ్లీ నింపుతామని ప్రకటించారు. ఆయన మాటలు ఆచరణకు నోచుకోలేదు. మరమ్మతులు ఇప్పటికీ జరగలేదు. ఏడాది కావస్తోంది. ఇక కాలువల్లో జమ్ము, చిల్లచెట్లు పెరిగి పూడిపోతున్నాయి. రైతుసంఘం నేతలు కూడా ప్రాజెక్టును సందర్శించారు. గేట్ల మరమ్మతులతో పాటు కాలువల్లో చెట్లను కూడా తొలగించాలని సాగునీటి శాఖ ఎస్‌ఈని కలిసి చర్చించారు. 80 వేల ఎకరాలకు సాగునీరు, తాగునీరు అందించే గుండ్లకమ్మ ప్రాజెక్టు రాష్ట్ర ప్రభుత్వం, ఇరిగేషన్ శాఖల నిర్లక్ష్యం వల్లే రైతులకు అక్కరకు రాకుండా పోయింది.

ఏసిబి వలలో యడవల్లి విఆర్‌ఒ

(మొదటిపేజీ తరువాయి)

ప్రకారం శంకర్ విఆర్వోకు మూడు, నాలుగు విడతలుగా పది వేల రూపాయలు ఇచ్చారు. అయినా కూడా విఆర్వో పనిచేయకుండా మిగతా రూ.ఐదు వేలు ఇస్తేనే పట్టాదారు పాసుపుస్తకం ఇస్తానని డిమాండ్ చేస్తూ తిప్పుకుంటున్నారు. విసిగిపోయిన శంకర్ ఆగస్టు 3న ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. ఏసిబి అధికారులు ఆగస్టు నాలుగున రాచర్ల వచ్చి వీఆర్వో పనివిధానంపై ఆరా తీసి, తహశీల్దార్ కార్యాలయంలో వీఆర్వోను పట్టుకోవడం కోసం స్కెచ్ వేశారు. శనివారం రాచర్ల తహశీల్దార్ కార్యాలయానికి ఏసీబీ అధికారులు ఫిర్యాదుదారుడు శంకర్‌తో పాటు లుంగీలు ధరించి రైతుల రూపంలో వచ్చారు. ఈ క్రమంలో శంకర్ వీఆర్వో వెంకటేశ్వర్లుకు రూ.ఐదు వేలు ఇస్తుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. దీంతో అధికారులు వెంకటేశ్వర్లును అదుపులోకి తీసుకున్నారు.

రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులకు నేడు శంకుస్థాపన

ప్రజాశక్తి-దొనకొండ



రూపుదిద్దుకోనున్న దొనకొండ రైల్వేస్టేషన్ ముఖద్వారం

రైల్వేస్టేషన్‌లలో మౌళిక సౌకర్యాలు మెరుగు పర్చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అమృత్‌భారత్ పథకంలో ఎంపికైన దొనకొండ రైల్వేస్టేషన్లో నేడు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. రూ.18.30 కోట్ల వ్యయంతో సౌందర్యవంతమైన ప్రవేశ ద్వారం, ఇంటిరియల్ వెయిటింగ్ హాలు, లిప్టు, నాణ్యమైన మరికొంత పర్నిచర్ తదితర ప్రయాణికుల సౌకర్యార్థం చేపట్టనున్నట్లు తెలిపారు. ఆదివారం ఉదయం 11 గంటలకు భారత ప్రధానమంత్రి వీడియో కాన్పరెన్స్ ద్వారా శంఖుస్థాపన కార్యక్రమం చేపడతారని తెలిపారు. ఈ కార్యక్రమానికి గుంటూరు రైల్వే డివిజనల్ మేనేజర్, ఇతర ఉన్నతాధికారులు, ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొంటారని వివరించారు.

మహారాజశ్రీ కృష్ణాజిల్లా మచిలీపట్నం 6వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో
ఓ.యస్.నెం. 22/2017

బిట్వీన్ :
కొండూరు వెంకాయమ్మ మరియు ఇతరులు ...వాదులు
మరియు
రావి సామ్రాజ్యం వగైరా ... ప్రతివాదులు
టు,
1వ మరియు 2వ ప్రతివాదులు :
ఆర్1) తోట హేమలత, భర్త : నాగేశ్వరరావు, డోర్ నెం. 3-5-61/1, బందెలదొడ్డి రోడ్డు, రేపల్లె గ్రామం, రేపల్లె మండలం, గుంటూరుజిల్లా.
ఆర్2) ఆర్.రవిప్రకాశ్, తండ్రి. (లేటు) శ్రీరాములు, డోర్ నెం.3-5-61/1, బందెలదొడ్డి రోడ్డు, రేపల్లె గ్రామం, రేపల్లె మండలం, గుంటూరుజిల్లా.
పై నెంబరు దావాలో 1వ మరియు 2వ ప్రతివాదులైన మీ హాజరు నిమిత్తం ది. 11-8-2023నకు వాయిదా అయియున్నది. కావున సదరు వాయిదారోజున ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి యెదుట మీరు స్వయంగా గానీ, లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేనియెడల మీ పరోక్షమున తదుపరి గ్రంథములు జరుపబడునని యిందుమూలంగా తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేదీ 11-8-2023
మచిలీపట్నం. **కోట మెహర్‌ప్రసాద్**
ది.3-8-2023 **వాదుల తరుపు న్యాయవాది.**

పేపరు ప్రకటన
మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్.నెం.417/2021

చీతిరాల సీతారామాంజనేయులు ...వాది
వర్సెస్
కొంగలవీటి రమణారెడ్డి ...ప్రతివాది
టు,
ప్రతివాది చిరునామా
కొంగలవీటి రమణారెడ్డి తండ్రి గురువారెడ్డి, వయస్సు 35సం॥లు, హిందు, ఎక్స్‌ఆర్మీ, డోర్.నెం.6-13-105, సత్యసాయిబాబా టెంపుల్, దప్పిలి పాండురంగారెడ్డి ఇంటి దగ్గర, గిద్దలూరు గ్రామం, గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.
పై నెంబరు దావాలోని ప్రతివాది దావా పరిహారం రాగోరి మీపై దావాను దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 13.09.2023వ తేదిన యున్నది. మీరు వాయిదా రోజు ఉదయం 10.30గం॥లకు మీరు స్వయంగా గాని లేదా మీ వకీలు గారి ద్వారా గాని మీరు పై కోర్టులో హాజరై నీ క్షేపణలుంటే తెలుపుకొనవలయును. లేనిచో మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.
//శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు//
స్థలం : గిద్దలూరు **శ్రీ డి.సిద్దయ్య**
తేది:05-08-2023 **వాది తరపు అడ్వకేటు,**
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
సెల్ నెం.8897214930

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ.నెం.1150/2022 ఇన్ ఓ.ఎస్.నెం.601/2022

బిజ్జం తిరుపాలురెడ్డి ...పిటిషనర్ / వాది
వర్సెస్
వట్టి అనంతయ్య ...రెస్పాండెంట్ / ప్రతివాది
టు
రెస్పాండెంట్/ ప్రతివాది చిరునామా:
వట్టి అనంతయ్య, తండ్రి ఆవులయ్య, వయస్సు 55సం॥లు, హిందూ, యడవల్లి గ్రామం, రాచర్ల మండలం, ప్రకాశం జిల్లా.
పై నెంబరు పిటిషన్‌లోని రెస్పాండెంటు ప్రతివాది, దావా పరిహారం రాగోరి మీపై పిటిషన్ దాఖలు చేసినందున సదరు పిటిషన్‌లో మీరు పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 11.09.2023వ తేదిన యున్నది. మీరు వాయిదా రోజు ఉదయం 10:30 గం.లకు మీరు స్వయంగా గాని లేదా మీ వకీలు గారి ద్వారా గాని మీరు పై కోర్టులో హాజరై నీ క్షేపణలు తెలుపుకొనవలయును. లేనిచో మీ పరోక్షమందు పిటిషను విమర్శించి తీర్మానించబడును.
// శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు //
స్థలం : గిద్దలూరు **శ్రీ డి.సిద్దయ్య**
తేది:05-08-2023 **పిటిషనర్/వాదితరపు అడ్వకేటు,**
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
సెల్ నెం.8897214930

ఆర్డర్ 22 రూల్స్ 3 సిపిసి నోటీసు
మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ. నెం.832/2021 ఇన్ ఓ.ఎస్.నెం.482/2016

పాలకొలను చంద్రమోహన్‌రెడ్డి వగైరాలు ...పిటిషనర్లు / వాదులు
ఎదిరి
గవర్నమెంట్ ఆంధ్రప్రదేశ్
రిప్రెజెంటెడ్ బై జిల్లా కలెక్టర్, ఒంగోలు & ఇతరులు ...రెస్పాండెంట్లు / ప్రతివాదులు
టు,
5వ రెస్పాండెంటు / 5వ ప్రతివాది:
బైరెడ్డి రమణారెడ్డి తండ్రి లేట్ పెద్దతిరుమలరెడ్డి వయస్సు 46సం॥లు, హిందు, రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి, ముదిరెడ్డిపల్లె గ్రామం, మామిళ్ళపల్లె పోస్టు, కలసపాడు మండలం, కడప జిల్లా.
పై నెంబరు దావాలో దావా షెడ్యూలు ఆస్తిలో వాదులకు వుంటున్న హక్కును డిక్లేర్ చేయుటకు మరియు పర్మినెంటు ఇంజక్షన్ వగైరా పరిహారములు పొందగోరి పిటిషనర్లు / వాదులు దావాను దాఖలు చేసియున్నారు. అయితే దావా పెండింగ్‌లో వుండగా రెండవ వాది అయిన పాలకొలను నాసర్‌రెడ్డి గారు మరణించినందున ఆయనకు వారసులను చేర్చు నిమిత్తం పై నెంబరు పిటిషన్‌ను దాఖలు చేసి వున్నారు. సదరు పిటిషన్‌లో నీకేమైన ఆక్షేపణలు వున్నయెడల తేది: 09.08.2023న ఉదయం 10:30 ని.లకు పై కోర్టు వారి ఎదుట హాజరై తెలుపుకొనవలయును. లేని యెడల నీ పరోక్షమందు పిటిషన్‌ను విచారించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.
// శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు //
స్థలం : గిద్దలూరు
తేది:05-08-2023 **శ్రీ ఎస్.వి.నాగేంద్రబాబు**
పిటిషనర్లు / వాదుల పరం అడ్వకేట్,
గిద్దలూరు.
సెల్ నెం: 9866802375

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్.నెం.601/2022

బిజ్జం తిరుపాలురెడ్డి ...వాది
వర్సెస్
వట్టి అనంతయ్య ...ప్రతివాది
ప్రతివాది చిరునామా:
వట్టి అనంతయ్య, తండ్రి ఆవులయ్య, వయస్సు 55సం॥లు, హిందూ, యడవల్లి గ్రామం, రాచర్ల మండలం, ప్రకాశం జిల్లా.
పై నెంబరు దావాలోని ప్రతివాది దావా పరిహారం రాగోరి మీపై దావా దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 11.09.2023వ తేదిన యున్నది. మీరు వాయిదా రోజు ఉదయం 10:30 గం.లకు మీరు స్వయంగా గాని లేదా మీ వకీలు గారి ద్వారా గాని మీరు పై కోర్టులో హాజరై నీ క్షేపణలుంటే తెలుపుకొనవలయును. లేనిచో మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.
// శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు //
స్థలం : గిద్దలూరు **శ్రీ డి.సిద్దయ్య**
తేది:05-08-2023 **వాది తరపు అడ్వకేటు,**
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
సెల్ నెం.8897214930

ఆర్డర్ 22 రూల్స్ 3 సిపిసి నోటీసు
మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ. నెం.833/2021 ఇన్ ఐ.ఎ.నెం.1870/2016
ఎన్ ఓ.ఎస్.నెం.482/2016

పాలకొలను చంద్రమోహన్‌రెడ్డి వగైరాలు ...పిటిషనర్లు / వాదులు
ఎదిరి
ముత్యాల లక్ష్మమ్మ వగైరాలు ...రెస్పాండెంట్లు / ప్రతివాదులు
టు,
1వ రెస్పాండెంటు / 1వ ప్రతివాది
ముత్యాల లక్ష్మమ్మ భర్త రామిరెడ్డి లేట్, వయస్సు 91సం॥లు, హిందు, జిరాయితి, పురుషోత్తమునిపల్లె గ్రామం, కొమరోలు మండలం, ప్రకాశం జిల్లా.
2వ రెస్పాండెంటు / 2వ ప్రతివాది
బైరెడ్డి రమణారెడ్డి తండ్రి లేట్ పెద్దతిరుమలరెడ్డి, వయస్సు 46సం॥లు, హిందు, రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి, ముదిరెడ్డిపల్లెగ్రామం, మామిళ్ళపల్లె పోస్టు, కలసపాడు మండలం, కడప జిల్లా.
ఈ నెంబరు పిటిషన్‌లో షెడ్యూలు ఆస్తిని వాదులు అనుభవించుకొనుటలో రెస్పాండెంట్లు/ప్రతివాదులు ఆటంకములు చేయకుండ ఇంటిరిమ్ ఇంజక్షన్ వగైర పరిహారములు పొందగోరి పిటిషనర్లు పిటిషన్‌ను దాఖలు చేసియున్నారు. అయితే సదరు పిటిషన్ పెండింగ్‌లో ఉండగా 2వ పిటిషనరు/2వ వాది అయిన పాలకొలను నాసర్‌రెడ్డి గారు మరణించినందున ఆయనకు వారసులను చేర్చు నిమిత్తము పై నెంబరు పిటిషన్‌ను దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో నీకేమైన ఆక్షేపణలు వున్న యెడల 09.08.2023వ తేదిన ఉదయం 10:30 ని.లకు పై కోర్టు వారి ఎదుట హాజరై తెలుపుకొనవలయును. లేని యెడల నీ పరోక్షమందు పిటిషన్‌ను విచారించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.
// శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు //
స్థలం : గిద్దలూరు
తేది:05-08-2023 **శ్రీ ఎస్.వి.నాగేంద్రబాబు**
పిటిషనర్లు / వాదుల పరం అడ్వకేట్,
గిద్దలూరు.
సెల్ నెం.9866802375

మహారాజశ్రీ శ్రీయుత అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో ఒంగోలు
OS NO 66/2006

పచ్చిసెట్టి కళ్యాణి దేవి @ కళ్యాణి ...వాది
వర్సెస్
వలివర్తి వెంకట సుబ్బరాజు మరియు ఇతరులు ...ప్రతివాదులు
దావా సమన్సు
To
D16)పెద్దిశెట్టి ప్రతిమ భర్త అరవింద్, హిందూ గృహిణి, వయసు 36 సంవత్సరాలు, కేరాఫ్ ఇమ్మడిశెట్టి సుబ్బారావు, నివాసం తూర్పు బజారు, వాటర్ ట్యాంకు వద్ద, తిమ్మసముద్రము గ్రామం మరియు పోస్టు, నాగులుప్పలపాడు మండలం, ప్రకాశం జిల్లా.
D19) బేతంశెట్టి చైతన్య కృష్ణ తండ్రి ప్రకాష్ రావు, హిందూ, వ్యాపారము, వయస్సు 38సంవత్సరాలు, నివాసము ఇంటి నెం 20/1/19(a), శ్రీ భవాని హార్డ్ వేర్ షాప్ ఎదురుగా, ఎవరెస్ట్ డిష్ ప్లే కొంటరు, మిద్దె పైన, పావురాళ్ళ షాపు దగ్గర, బండ్ల మిట్ట, ఒంగోలు నగరం, ప్రకాశం జిల్లా.
పై నెంబర్ దావా నందు కోర్టు వారు మీకు దావా సమన్సు పంపిననూ మీరు కావాలని తీసుకొనక కాలయాపన చేయుచున్నందున కోర్టు వారు పేపర్ ప్రకటన ద్వారా దావా సమన్సు జారీ చేయమని ఉత్తర్వులు ఇచ్చియున్నారు. పై నెంబర్ దావా మీయొక్క హాజరు నిమిత్తమై తేదీ: 18.08.2023 నకు వాయిదా వేసినారు, కనుక సదరు వాయిదా తేదీ అయిన 18.08.2023 న మీరు పై కోర్టు వారి ఎదుట ఉదయం 10 గంటల 30 నిమిషాలకు మీరు స్వయంగా గాని, మీ తరపున వకీలు ద్వారా గాని హాజరయ్యి తగు సమాధానములు దాఖలు చేసుకొనగలరు, లేనియెడల పై నెంబర్ దావా యందు మీకు పరోక్షముగా తీర్మానము చేయబడునని తెలియజేయడమైనది
ఒంగోలు
తేది 05.08.2023,
వాయిదా తేది 18.08.2023.
ఇట్లు
P.V. శ్రీనివాస గుప్తా,
K.R. తిమోతిపాల్
వాది తరపు న్యాయవాదులు ఒంగోలు.

In The Court Of The Hon'ble Senior Civil Judge Court : Kandukur
E.P.No. 48/2019
O.S.No. 156/2016

Between:-
Tanneeru Venkaiah ... D.H.R./Plaintiff
Vs
Bellamkonda Lakshmi
& 2 Others ... J.D.R. / Defendant

పబ్లిక్ నోటీసు

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా నా క్లయింటు అయినటువంటి **తన్నీరు వెంకయ్య** తనకు **బెల్లంకొండ రాజారావు** (లేట్) వద్ద నుండి రావలసిన బాకీ మొత్తంనకు, అతని వారసులు అయిన **బెల్లంకొండ లక్ష్మీ** (భార్య) మరియు వారి కుమారులపై దావా వేసి **రూ.4,80,000/-** డిక్రీ పొంది ఉన్నారు. సదరు డిక్రీ వసూలు నిమిత్తం సదరు **బెల్లంకొండ రాజారావు** (లేట్) తాలుకు ఉమ్మడి కుటుంబ ఆస్తి నుండి తనకు సంబంధించి భాగం ఆస్తిని వేలం జరుపుటకు కోర్టు వారు నిర్ణయించినారు. కావున సదరు వేలం నందు ఆస్తిని పాడు కొనుటకు ఆసక్తి ఉన్న వారు **తేదీ: 28-08-2023 న ఉదయం 10.30 నిమిషములకు** కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు జరుగు వేలం పాట నందు పాల్గొన వలసినదిగా కోరుచున్నాను.

షెడ్యూలు ఆస్తి వివరములు

అయిటం-1: మూలగుంటపాడు గ్రామం, పట్టా నెం.177, సర్వే నెం.74/5 పూర్తి విస్తీర్ణం య3-26 సెంట్లు, అనుభవ హక్కు య 0-10 సెంట్లుకు **హద్దులు: తూర్పు:** ట్రంకు రోడ్డు, **దక్షిణం:** పి. వెంకటేశ్వర్లు భూమి, **పడమర:** రేగులగుంట చెరువు, **ఉత్తరం:** బెల్లంకొండ అంకమ్మ స్థలం.

అయిటం-2: మూలగుంటపాడు గ్రామం, పట్టా నెం.177, సర్వే నెం. 74/5, పూర్తి విస్తీర్ణం య3-26 సెంట్లు, అనుభవ హక్కు య 0-10 సెంట్లుకు **హద్దులు: తూర్పు:** ట్రంకు రోడ్డు, **దక్షిణం:** గాదంశెట్టి వెంకట శేషగిరి రావు స్థలం, **పడమర:** రేగులగుంట చెరువు, **ఉత్తరం:** పి. రాఘవాచార్యుల భూమి.

(పై రెండు అయిటంలు కలసి రాజారావుకు సంబంధించిన య0.05 సెంట్లు స్థలం మాత్రమే)

డి.హెచ్.ఆర్. విలువ:- రూ.4,00,000/-
అమీనా విలువ:- 7,50,000/-
మార్కెట్ విలువ:- 7,26,000/-
తేది: 01-08-2023

కె.మల్లిఖార్జున రావు
డి.హెచ్.ఆర్. తరపు న్యాయవాది
కందుకూరు. సెల్: **98481 50966**

ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన ట్యాంకర్

- బాతుల లారీని ఢీకొట్టి ఇంటి మీదకి దూసుకుపోయిన వైనం
- భారీగా నష్టపోయిన ఇంటి యజమానులు
- ప్రాణాపాయం నుంచి బయటపడ్డ కుటుంబం

ప్రజాశక్తి-సింగరాయకొండ

సింగరాయకొండ జాతీయ రహదారి పరిధిలోని జివిఆర్ ఫ్యాక్టరీ సమీపంలో రాయల్ హెూటల్ వద్ద ఆగి ఉన్న బాతుల లారీని వేగంగా వచ్చి ఆయిల్ ట్యాంకర్ ఢీకొట్టి ఇంటిలోకి దూసుకు వెళ్లిన సంఘటన శనివారం జరిగింది. మిర్యాలగూడ నుంచి నాయుడుపేటకు వెళ్తున్న బాతులు లోడ్‌తో వెళుతున్న లారీ రెండు టైర్లు ఒక్కసారిగా పంచర్ పడ్డాయి. దీంతో లారీని రోడ్డుపై అందులో ఉన్న తొమ్మిది మంది కుటుంబ సభ్యులు లారీలో నుంచి దిగుతున్న సమయంలో అదే దారిలో హిందుస్థాన్ పెట్రోల్ బంకు ట్యాంకర్ వేగంగా వచ్చి బాతుల లారీని వెనకవైపు ఢీకొట్టి పక్కనే ఉన్న రాయల్ హెూటల్ వాళ్ల ఇంటిపైకి దూసుకు వెళ్లింది. ఆ ఇంట్లో నిద్రపోతున్న రాయల హెూటల్ యజమాని మద్దెల వెంకటేశ్వర్లు ఒక్కసారిగా ఉలిక్కిపడి లేచి ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని పరుగులు తీశారు. అప్పటికే ఆ ఇంటిలో సగం వైపునకు దూసుకువెళ్లి రెండు బీరువాలు, సామానుతో సహా గోడలను సైతం పగలగొట్టుకొని ఆయిల్ ట్యాంకర్ ముందుకు వెళ్లి ఆగిపోయింది. అది గమనించిన వారి కుటుంబ సభ్యులు హుటాహుటిన వచ్చి వెంకటేశ్వర్లును చూసి బోరున విలపించారు. ఆయిల్ ట్యాంకర్ డ్రైవర్ తాను బండి తోలకుండా క్లీనర్‌కు ఇవ్వటం వల్ల ఈ ప్రమాదం జరిగిందని వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు చెబుతున్నారు. లారీలోని బాతులను వెంటనే పక్కనే ఉన్న ఖాళీ స్థలానికి తరలించి జాతీయ రహదారిపై రాకపోకలకు ఇబ్బందులు లేకుండా పోలీసులు చూశారు.



ఇంట్లోకి దూసుకెళ్లిన పెట్రోల్ ట్యాంకర్



రోడ్డు మీద ఆగిఉన్న బాతులు లారీ

సంక్షేమ పథకాల అమలులో ప్రధాన పాత్ర పోషించండి

- కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

మండల స్థాయిలో సంక్షేమ, అభివద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లడంలో ఎంపిడిఒలు ప్రధాన పాత్ర పోషించాలని కలెక్టర్ ఎఎస్.దినేష్‌కుమార్ స్పష్టం చేశారు. ఒంగోలులోని స్థానిక పాత జడ్పీ సమావేశ మందిరంలో జిల్లాలోని అన్ని మండలాల ఎంపిడిఒలకు 34 సంక్షేమ, అభివద్ధి అంశాలపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండలాల్లో జరిగే అన్ని సంక్షేమ, అభివద్ధి అంశాలపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలనే ఉద్దేశ్యంతో ఎంపిడిఒలకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. సంక్షేమ పథకాలు అమలు, లక్ష్యాలను సాధించడం వంటి అంశాలపై వారికి దిశా నిర్దేశం చేశారు. మండలంలో అన్ని శాఖలతో ఎప్పటికప్పుడు సమీక్షించి, అభివద్ధి కార్యక్రమాలలో ముందంజలో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన సిబ్బంది వివరాలను తనకు పంపించాలన్నారు. కార్యక్రమంలో సిఈఒ బి.జాలి రెడ్డి, డిపిఒ జివి నారాయణ రెడ్డి, డిప్యూటీ సిఈఒ హనుమంతరావు, జిఎస్‌డబ్ల్యుఎస్ అధికారి ఉషారాణి, మార్కాపురం డిఎల్‌డిఒ సాయి కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఎఎస్ దినేష్‌కుమార్

అర్హులకు ఉచిత న్యాయ సహాయమే లక్ష్యం

- హైకోర్టు న్యాయమూర్తి కె.మన్మధరావు



కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న హైకోర్టు న్యాయమూర్తి మన్మధరావు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

అర్హులకు ఉచిత న్యాయ సహాయం అందించే ఉద్దేశంతో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ప్రక్రియను ప్రారంభించినట్టు హైకోర్టు న్యాయమూర్తి కె. మన్మధరావు తెలిపారు. ఒంగోలు నగరంలోని జిల్లా న్యాయస్థానం ప్రాంగణంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కార్యాలయాన్ని ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయమూర్తి మాట్లాడుతూ సమాజంలో అర్హులైన ఏ ఒక్కరు ఉచితంగా న్యాయ సహాయం అందలేదని తద్వారా ఆర్థికంగా, మానసికంగా నష్టపోయామనే భావన పొందకూడదనే ఉద్దేశంతో ఈ వ్యవస్థ ప్రారంభించినట్లు తెలియజేశారు. కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్‌గా ఎంపికైన జి.రవిశంకర్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్‌గా నియమితురాలైన డి. బ్లేస్సిని అభినందించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ.భారతి, అదనపు జిల్లా న్యాయమూర్తుల ఆర్. శివకుమార్, డి. అమ్మనరాజా, టి. రాజా వెంకటాద్రి, ఎంఎ సోమశేఖర్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. శ్యాంబాబు, ఇతర న్యాయమూర్తులు, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎన్.సత్య శ్రీనివాస్ న్యాయవాదులు, న్యాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

7న మహాధర్నాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-కొండపి

విద్యుత్ ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటి, స్థానిక ప్రకాశం జిల్లా కమిటి ఆధ్వార్యన విద్యుత్ కార్మికులు ఈనెల 7వ తేదీన నిర్వహిస్తున్న ఛలో తిరుపతి మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్థానిక స్ట్రగుల్ కమిటి వైస్ చైర్మన్ ఎస్.శివనాగబాబు కోరారు. శనివారం కొండపిలోని విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద మహాధర్నాకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శివనాగబాబు మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగులు, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో విద్యుత్ యాజమాన్యాలు, రాష్ట్ర ప్రభుత్వము మొండిగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం అధికారములోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు అవుతున్నా ఇచ్చిన హామీలు ఇంతవరకు అమలు కాలేదన్నారు. అందులో భాగమే ఈ నెల 7వ తేది తిరుపతి విద్యుత్ శాఖ కార్యాలయంలో మహాధర్నకి విద్యుత్ ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు, ఎనర్జీ అసిస్టెంట్‌లు పెద్ద సంఖ్యలో పాల్గొని మన శక్తి ఐక్యతను చాటుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక స్ట్రగుల్ కమిటి కోశాధికారి కుంచాల పాపారావు, సెక్షన్లోని ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.



మహాధర్నాకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఉపాధ్యాయులకు వెంటనే జీతాలు చెల్లించాలి

ప్రజాశక్తి- సిఎస్ పురంరూరల్

ఉపాధ్యాయులందరికీ వెంటనే జీతాలు చెల్లించాలని ఏపీటీఎఫ్ మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు తోట శ్రీనివాసులు, జెఎస్ ఆనంద్ బాబు, జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు జీతాల చెల్లింపులో అధికారులు అలసత్వం ఇక్కడికి నిరసనగా ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు శనివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. స్థానిక ఎమ్మార్వో కార్యాలయం నుంచి తహశీల్దారు కార్యాలయం వరకు ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించారు. పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించాలని, నూతనంగా ఎంపిక చేసిన ఎంఈఓలకు జీతాలు చెల్లించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఏపీటీఎఫ్ నాయకులు మాట్లాడుతూ బదిలీలు జరిగి దాదాపు రెండు నెలలు పూర్తి కావస్తున్నా జీతాలు రాకపోవడంతో వేలాది మంది ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో ఎ.పి.టి.ఎఫ్ నాయకులు పి మాలకొండయ్య, సుబ్బరాయుడు, ఇండ్ల ప్రసాద్, ఎన్ వి నారాయణ, కే రామ సుబ్బారావు, చంద్ర శేఖర్, రవీంద్ర, రామక్రిష్ణ, హేమంత్, సునీతదేవి, చెన్నయ్య, పున్నమ్మ, అరుణ, సల్మా, జీ మల్లికార్జున రాజు, బీ శ్రీనివాసులు, నయూమ్, హమద్, ఎలికా శ్రీను, పెంచల నరసయ్య, చిన్న నారాయణ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

స్థానిక 16వ డివిజన్ పరిధిలోని బత్తులవారి కుంట చెరువు అభివృద్ధి పనులకు నగర మేయర్ గంగాడ సుజాత శనివారం శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రూ.32.65లక్షల వ్యయంతో చెరువును అభివృద్ధి చేసి మంచినీటితో నింపడం జరుగుతోందన్నారు. త్వరలోనే పనులు పూర్తి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శ్రీరామ నాగభూషణం, కార్పొరేషన్ డిఈ రఘురాం, ఎఇ సాయి, స్థానిక వైసిపి నాయకులు పాల్గొన్నారు.

కొండపిలో 144 సెక్షన్

ప్రజాశక్తి-కొండపి

ఈ నెల 4న చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలో జరిగిన టిడిపి, వైసిపి నాయకులకు, కార్యకర్తలకు పోలీస్‌లపై జరిగిన దమనకాండకు దృష్టిలో పెట్టుకొని కొండపిలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని కొండపి ఎస్ఐ వై.వి రమణయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి, వైసిపి పార్టీ నాయకులు ఎటువంటి ర్యాలీలు, నిరసనలు, ధర్నాలు, బందులు గాని ట్రాఫిక్‌కు అంతరాయము కలిగించుటకు ఎలాంటి అనుమతి లేదని అన్నారు. కొండపిలో 144 సెక్షన్ అమలులో ఉందని, నలుగురు అంతకన్నా ఎక్కువమంది గుమిగూడి ఉండరాదు అని అన్నారు. చట్టాన్ని అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు.

బాలికపై వాలంటీర్ అత్యాచారయత్నం

ప్రజాశక్తి-దరిశి

మండలంలోని యర్రఓబనపల్లి పంచాయతీలో అగ్నిపురి కాలనీలో వాలంటీర్‌గా పనిచేస్తున్న గుంటూరి అశోక్ బాలికపై బలవంతంగా అత్యాచారానికి యత్నించాడు. బాలిక ఫిర్యాదు మేరకు నింధితునిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. 3వ తేదీ 9 గంటల సమయంలో మైనరు బాలిక ఇంట్లో ఉండగా అశోక్ ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించాడు. కరెంట్ స్విచ్‌లు ఆపివేసి ఒక్కసారిగా 'నా దగ్గరకు రా' అంటూ బాలికను పట్టుకొనగా బాలిక భయపడి అరవడంతో చంపుతానని బెదిరించాడు. బాలిక బయటకు వచ్చి జరిగిన విషయం తల్లికి చెప్పింది. 4వ తేదీ బాలిక ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా రిమాండ్‌కు పంపినట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.



రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-పొదిలి

పొదిలి పట్టణంలో పాతూరు ప్రధాన రహదారిలో మహలక్షమమ్మ దేవాలయం వద్ద జరిగిన (ఒంగోలు కర్నూలు రహదారిపై) రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడుతీవ్రంగా గాయపడి ప్రాణాపాయస్థితికి చేరిన సంఘటన శనివారం జరిగింది. పాతూరు పెద్ద బస్టాండ్ సెంటర్ నుండి చిన్న బస్టాండ్‌కు వెళ్లే మార్గంలో ఎదురుగా వస్తున్న టిప్పర్‌ను విజయవాడకు చెందిన యువకుడు, ప్రస్తుతం కొనకనమిట్ల మండలం మంగాపురంలో నివాసం ఉంటున్న కొల్లు రాంబాబు తన స్కూటర్‌పై వెళ్తూ ఢీ కొట్టాడు. ఈ సంఘటనలో రాంబాబుపైకి టిప్పర్ చక్రం ఎక్కడంతో నడుము, కుడికాలు నుజ్జునుజ్జు అయ్యాయి. వెంటనే స్థానికులు స్పందించి రాంబాబును అంబులెన్స్ ద్వారా అత్యవసర చికిత్స నిమిత్తం ఒంగోలుకు తరలించారు. కాగా రాంబాబు విజయవాడకు చెందిన వాడు కాగా తల్లిదండ్రులను కోల్పోయి మంగాపురంలోని పిన్నమ్మ కుమారుడు శిగినం కోటయ్య వద్ద ఉంటున్నాడు. కుటుంబ పనుల నిమిత్తం పొదిలి పట్టణంలోకి వచ్చిన రాంబాబును టిప్పర్ ఢీ కొట్టింది. పొదిలి ఎస్ఐ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా ఒక వైపు పోలీసులు శనివారం నో యాక్సిడెంట్ డే పేరుతో రహదారులపై తనిఖీలు నిర్వహిస్తుండగా కేవలం గంటల వ్యవధిలో ఈ ప్రమాదం జరగడం, పోలీసులు మొక్కుబడిగా చేస్తున్న చర్యల పట్ల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.



రాంబాబు (ఫైల్‌ఫొటో)

అనధికారిక షాపులను తొలగించాలి

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

దామోదర సంజీవయ్య కొత్త కూరగాయల మార్కెట్‌లో అనధికారిక షాపులను వెంటనే తొలగించాలని సంబంధిత అధికారులను నగరపాలక సంస్థ కమిషనర్ ఎం వెంకటేశ్వరరావు ఆదేశించారు. మార్కెట్‌ను శనివారం ఆయన సందర్శించారు. అనధికారిక షాపులను తొలగించాలని, తోపుడు బండ్ల వ్యాపారులు వారికి కేటాయించిన ప్రదేశంలోనే బండ్లు పెట్టుకోవాలని సూచించారు. మార్కెట్‌లో నిషేదిత ప్లాస్టిక్ విక్రయాలు, అమ్మకాలు జరగకుండా చూడాలని సచివాలయ శానిటరి సెక్రటరీని ఆదేశించారు. కూరగాయల వ్యాపారులు ప్రతి ఒక్కరూ వారి షాపు ముందు చెత్త డబ్బా ఏర్పాటు చేసుకోవాలన్నారు. వ్యర్థాలను, బయట పడవేయకూడదన్నారు. ఈ సందర్భంగా కూరగాయల మార్కెట్‌లో నూతనంగా నిర్మిస్తున్న ఆర్ఓ ప్లాంటును కమిషనర్ పరిశీలించారు. కమిషనర్ వెంట స్థానిక కార్పొరేటర్ బేతంశెట్టి శైలజ, కార్పొరేషన్ డిఈ పద్మజ, టౌన్‌ప్లానింగ్ ఆఫీసర్ వేణు, ప్రసాద్, సచివాలయ సిబ్బంది ఉన్నారు.



వైద్యపరీక్షలు చేస్తున్న ఒంగోలు కిమ్స్ హాస్పిటల్ సిబ్బంది

విజయవంతంగా కిమ్స్ వైద్య శిబిరం

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని కోటపాడు ఆర్‌బికె వద్ద ఒంగోలు కిమ్స్ హాస్పిటల్స్ ఆధ్వర్యములో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరానికి ప్రజల నుండి మంచి స్పందన లభించినట్లు వైద్య శిబిర సమన్వయకర్త తాళ్ళూరి రామాంజనేయులు, కిమ్స్ అద్దంకి ఏరియా పిఆర్‌ఓ పి కాలేషావలి తెలిపారు. కిమ్స్ వైద్యులు డాక్టర్ బైపనేని రామాంజనేయులు 200 మంది రోగులకు బిపి, షుగర్, ఈసీజీ పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. అవసరమైన వారికి ఒక వారం రోజులకు సరిపడా మందులు కుడా ఉచితంగా అందజేశారు. కంటి లోపల శుక్లములు, పొరలు ఉన్న 35మందికి ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ఒంగోలు కిమ్స్ హాస్పిటల్‌లో ఉచితంగా ఆపరేషన్స్ చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో కోటపాడు ఏఎన్ఎం మంగమ్మ, ఆశ వర్కర్లు సుజాత, శీత పాల్గొన్నారు.ద

ఉచిత మల్టీ స్పెషాలిటీ వైద్య శిబిరం

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

ఏలూరి నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రమేష్ హాస్పిటల్ సౌజన్యంతో జడ్పీ హైస్కూల్ లో ఈ నెల 6న ఆదివారం జరిగే ఉచిత మల్టీ స్పెషాలిటీ వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని టిడిపి బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కోరారు. కార్డియాలజీ, న్యూరాలజి, గ్యాస్ట్రో ఎంట్రాలజీ, యూరాలాజి, పల్మనాలజి, ఆర్థోపెడిక్, జనరల్ మెడిసిన్ వైద్యులు క్యాంపుకు హాజరవుతున్నారని తెలిపారు. ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ జగదీష్ వస్తున్నట్లు తెలిపారు. సేవే పరమావధిగా ఏలూరి ట్రస్ట్ గత 15 ఏళ్ళుగా సేవ కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. కంటి ఆపరేషన్లు, మోకాళ్ళ ఆపరేషన్లు, క్యాన్సర్ మెడికల్ క్యాంప్‌లు నిర్వహిస్తూ లక్షల మందికి వైద్య సేవలు అందిస్తున్నామని అన్నారు.

మార్టూరు రూరల్ : ఈ నెల 6న ఇంకొల్లులో ఉచిత మల్టీ స్పెషాలిటీ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ఏలూరి కోరారు.

యద్దనపూడి : ఈనెల 6న ఇంకొల్లులో వైద్యశిభిరం నిర్వహిస్తున్నట్లు డాక్టర్ భరత్ తెలిపారు. స్థానిక టిడిపి కార్యాలయంలో ఆయన టిడిపి నాయకులతో శనివారం సమావేశం అయ్యారు. వైద్యశిభిరం వివరాలను ప్రజలకు తెలియజేయాలని కోరారు. సమావేశంలో టిడిపి నాయకులు కె నాగేశ్వరరావు, సతీష్, వజ్జా సుబ్బరామయ్య, తారక పాల్గొన్నారు.



లోకేష్‌తో బాపట్ల టిడిపి ఇన్‌ఛార్జి వేగేశన నరేంద్రవర్మ

లోకేష్ పాదయాత్రలో నరేంద్రవర్మ

ప్రజాశక్తి - బాపట్ల

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ యువగళం పాదయాత్రలో టిడిపి బాపట్ల ఇన్‌ఛార్జి నరేంద్ర వర్మ పాల్గొన్నారు. గుంటూరు జిల్లా వినుకొండలో శనివారం సాగుతున్న పాదయాత్ర భోజన విరామ సమయంలో క్యాంప్ సైట్ వద్ద లోకేష్‌ను కలిశారు. అక్కడ నుండి లోకేష్‌తో కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

ప్రజాశక్తి - బాపట్ల

స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా ఎదగాలని డిఆర్డిఏ పిడి బి అర్జునరావు అన్నారు. మండల సమాఖ్య క్లస్టర్ సిబ్బంది, లబ్ధిదారులకు పిఎమ్ఎఫ్ఎంఈ, పీఎంఈజిపిలపై అవగాహన కల్పించారు. సమావేశంలో బాపట్ల క్లస్టర్ ఎసి యు సుబ్బారావు, బాపట్ల, కర్లపాలెం, పిట్టలవానిపాలెం ఏపీఎంలు, సీసీలు పాల్గొన్నారు.

విద్యుత్ అంతరాయంతో రైతులకు అవస్థలు

- శ్రీనివాసనగర్ విద్యుత్ ఫీడర్ తరచూ అంతరాయాలు
- రైతులకు నార్లు వేయడానికి కూడా అనేక ఇబ్బందులు
- విద్యుత్ ఇస్తే నార్లు వేయడానికి సిద్ధంగా రైతులు

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని వివిధ గ్రామాలలో పంట పొలాలకు ఉచిత విద్యుత్తు ప్రభుత్వం అందిస్తుంది. చిన్నకొత్తపల్లి పరిధిలోని శ్రీనివాసనగర్ విద్యుత్ ఫీడర్ తరచూ అంతరాయం కలుగుతుంది. పొలాల్లో బిగించిన విద్యుత్తు మోటార్లకు ఉచిత విద్యుత్తు త్రీ ఫేస్ అందడంలేదు. దీంతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామానికి చెందిన మానం ఆంజనేయులు తన గోడును ప్రజాశక్తితో వెళ్లబోసుకున్నారు. గత మూడు రోజుల నుండి ఉచిత విద్యుత్ సరఫరా కావడంలేదన్నారు. తన పొలములో



విద్యుత్ కోసం ఎదురు చూస్తున్న రైతుకూలీలు

నాటు వేయడానికి మదనపల్లి నుండి నారు కొని తెచ్చుకుని వేచి చూస్తున్నట్లు తెలిపారు. విద్యుత్తు లేకపోవడంతో తెచ్చిన క్యాబేజీ నారు ఎండిపోయే దశలో ఉందన్నారు. కూలీలతో పొలంలో అన్ని ఏర్పాట్లు చేసుకున్న తర్వాత విద్యుత్తు రాకపోవడంతో నిరాశతో వెనిదిరగాల్సి వస్తుందన్నారు. ఒక ఎకరాకు క్యాబేజీనారు రూ.20వేలు ఖర్చు అవుతుందని తెలిపారు. ఈ సీజన్లో కూలీలకు కూలీతో పాటు పెట్టుబడి మరింత పెరుగుతుందన్నారు. మూడు రోజులుగా రోజు ఒకటి లేక రెండు గంటలే విద్యుత్ ఇస్తున్నారని అన్నారు. విద్యుత్ అధికారులను ఫోన్‌లో సంప్రదిస్తున్నప్పటికీ సరైన సమాధానం చెప్పడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఉదయం 10గంటల ప్రాంతంలో విద్యుత్ అధికారులు విద్యుత్ పునరుద్ధరించారని అన్నారు. విద్యుత్ ఫీ డర్ వద్ద ఏబి ఓపెన్ చేస్తున్నారని అన్నారు. రైతులకు ప్రకటించిన సమయంలో నిరంతరాయంగా విద్యుత్ ఇవ్వాలని కోరుతున్నారు. సంబంధిత ఏఈని ప్రజాశక్తి వివరణ కోరగా మూడు రోజుల నుండి విద్యుత్తు సరఫరా అంతరాయం పూర్తిస్థాయిలో ఏర్పడిందని అన్నారు. శనివారం పునరుద్ధరించామని తెలిపారు. అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేస్తామన్నారు.

చినగంజాం, బల్లికురవ ఏఈల సస్పెన్షన్

కలెక్టర్ రంజిత్‌బాషా ఆదేశం

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా



సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్

ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణాలను నిర్దేశించిన కాలంలోనే ఇంజినీర్లు పూర్తి చేయాలని కలెక్టర్ పి రంజిత్ బాషా ఆదేశించారు. ప్రాధాన్యత భవనాల నిర్మాణాలపై పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్‌ల భవనాలు అత్యంత వేగంగా, నాణ్యతతో నిర్మించాలని తెలిపారు. రూఫ్ దశ కంటే తక్కువగా పనులు జరుగుతున్న సచివాలయాల భవనాలు 13పెండింగ్‌లో ఉండడంపై కలెక్టర్ ఆరా తీశారు. రూఫ్ దశలో-7 ఉండగా, స్లాబ్ దశకు 33చేరాయని, తుది దశలోకి 65చేరుకున్నాయన్నారు. అమర్తలూరు మండలంలో భవనాలు పూర్తయినప్పటికీ బిల్లులు చెల్లించకపోవడంపై కలెక్టర్ నిలదీశారు. విచారించి తక్షణమే సంబంధిత ఏఈపై చర్యలు తీసుకోవాలన్నారు. రైతు భరోసా కేంద్రాలలో 16భవనాలు ఇప్పటి వరకు రూఫ్ దశలోనే ఉండడం ఏమిటని అధికారులను ప్రశ్నించారు. మరో 29 భవనాలు తుదిదశకు వచ్చినప్పటికీ పూర్తి కాకపోవడం ఏమిటని అధికారులను నిలదీశారు. వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ భవన నిర్మాణాలు ఆగస్టు నెల చివరిలోగా పూర్తి చేయాలని సూచించారు. 24హెల్త్ క్లినిక్ భవనాలు రూఫ్ దశలో ఉండగా, మిగిలినవి ఆయా దశలో ఉండడంపై ఆరా తీశారు. చిన్నగంజాం, బల్లికురవ మండలాల ఏఈల పనితీరు సరిగా లేకపోవడంపై కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆ ఇరువురి ఏఈలను సస్పెండ్ చేయాలని ఆదేశించారు. నిర్దేశించిన గడువులోగా భవనాల నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు. అనుమతులు లేకుండా ఏఈలకు సెలవులు ఇవ్వరాదని ఆదేశించారు. నిర్మాణాలలో దశలు మారకపోతే ఇంజనీరింగ్ అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. అధికారులు పనితీరు మెరుగుపరుచుకోవాలని నిర్దేశం చేశారు. సమావేశంలో పిఆర్ ఎస్ఈ హరే రామకృష్ణ, డివిజనల్ ఇంజినీర్లు, ఏఈలు పాల్గొన్నారు.

జాతీయ పండుగలను బాధ్యతగా నిర్వహించాలి

ప్రజాశక్తి - చీరాల

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జాతీయ పండుగలైన ఆజాద్ కా అమృత మహోత్సవం, నా మట్టి నా దేశం వంటి పండగలను ఈ నెల 9 నుండి 15 వరకు నిర్వహించాలని ఎంపిడిఒ నేతాజి అన్నారు. కలెక్టర్ కార్యాలయం నుండి ఉత్తర్వులు వచ్చాయని అన్నారు. కార్యదర్శులు అందరూ బాధ్యతగా పండుగలను నిర్వహించాలని అన్నారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమాన్ని ఫోటోలు తీసి వాట్సాప్ ద్వారా ఎప్పటికప్పుడు తెలుపాలని అన్నారు. కార్యక్రమంలో ఈఓఆర్డి బాపూజీ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రాంగణ ఎంపికలలో విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి - చీరాల

ప్రాంగణ ఎంపికలు ఎంతో దోహదపడతాయని వైఏ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సీహెచ్ రమణమ్మ పేర్కొన్నారు. మహిళా కళాశాలలో జేకేసీ ఆధ్వర్యంలో శనివారం ప్రాంగణ ఎంపికలు జరిగాయి. ఫైజర్ హెల్త్ కేర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులు ప్రాంగణ ఎంపికలకు హాజరయ్యారు. మొత్తం 52మంది విద్యార్థినిలు పాల్గొనగా 13మంది ఉద్యోగాలు సాధించినట్లు తెలిపారు. ఎంపికైన వారు అనకాపల్లి జిల్లాలోని ఫైజర్ టీం మెంబర్లుగా ఉద్యోగాలు చేస్తారన్నారు. కార్యక్రమంలో జేకేసీ మెంటార్ సుబ్బారెడ్డి, చందు, వినోద్, సెల్వకుమార్, ఉదయ్ కోటేశ్వరన్ పాల్గొన్నారు.

అట్టహాసంగా జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

ప్రజాశక్తి - చీరాల



డిఎస్‌పిని సన్మానిస్తున్న యువకులు

జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు కొత్తపేట ప్రసాద్ నగర్ లో శుక్రవారం రాత్రి యూత్ ఆధ్వర్యంలో అట్టహాసంగా ప్రారంభం అయ్యాయి. పోటీలను డిఎస్పి ప్రసాదరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడలలో ముందు ఉండాలని అన్నారు. చెడు అలవాట్లకు బానిస కాకుండా మంచి మార్గం ఎంపిక చేసుకోవాలని అన్నారు. మంచి శరీరధారుఢ్యంతో క్రీడల్లో ప్రతిభ కనబరిస్తే విద్య ఉపాధి రంగాలలో ఉపయోగపడతాయని యువతకు సూచించారు. జిల్లా నలుమూలల నుండి సుమారు 20టీంలు పోటీల్లో పాల్గొని ప్రతిభ కనపరిచారు. ఎన్ రవీంద్రబాబు, బాల గురవయ్య, శ్రీను, శివ సిసింద్రీ రిఫరీలుగా వ్యవహరించారు. ఈ నెల 6తో పోటీలు ముగుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ నగర్ లోని యువకులు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు షేక్ హుమయు న్ కబీర్ పాల్గొన్నారు.

టిడిపి బలోపేతానికి కృషి : ఎంఎం కొండయ్య

ప్రజాశక్తి - చీరాల



సమావేశంలో ఎంఎం కొండయ్య

టిడిపి మేనిఫెస్టోను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లేందుకు నాయకులు సమిష్టిగా కృషి చేయాలని టిడిపి ఇంచార్జ్ ఎంఎం కొండయ్య కోరారు. స్థానిక టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ పరిశీలకులు నాతాని ఉమామహేశ్వరరావు పర్యవేక్షించారు. నాయకులు మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాలు ఉధృతంగా నిర్వహించాలని అన్నారు. పార్టీలో చేరే ఔత్సాహికులను గుర్తించి అక్కున చేర్చుకోవాలని అన్నారు. పార్టీ ఉన్నతికి పనిచేసే వారిని గుర్తించి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి నాశిక వీరభద్రయ్య, రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి షేక్ యాసిన్, మాజీ జెడ్‌పిటిసి గుద్దంటి చంద్రమౌళి, కౌతరపు జనార్ధనరావు, టిడిపి పట్టణ అధ్యక్షులు గజవల్లి శ్రీనివాసరావు, గుర్రం వెంకటేశ్వర్లు, కూరపాటి పూర్ణ, గుమ్మ వెంకటేష్, తేలపోలు నాగేశ్వరావు, అంగిరేకుల వెంకటేష్, నరాల తిరుపతి రాయుడు, కాగితం మంగపతి, అవ్వారు సాంబయ్య, షేక్ కరిముల్లా, కాగిత అంటోనీ, దగ్గుబాటి వెంకటరావు, పృథ్వీ లలిత మోహన్, వడ్లమూడి ప్రభాస్, పృద్వి వెంకటేశ్వర్లు, షేక్ మొహిద్దీన్, కోటి మోహన్ కృష్ణ పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులకు అన్యాయం

ప్రజాశక్తి - బల్లికురవ రూరల్

టీటీడీ చైర్మన్ విషయంలో ఆర్యవైశ్యులకు వైసిపి అన్యాయం చేసిందని ఆర్యవైశ్య రాజకీయ కమిటీ రాష్ట్ర మాజీ చైర్మన్ అర్వపల్లి ఆంజనేయులు అన్నారు. ఆధ్యాత్మిక చింతన కలిగి, అనునిత్యం దైవ సేవలో ఉంటూ శ్రీశైల దేవ స్థానం చైర్మన్‌గా చేసిన మాజీ మంత్రి శిద్దా రాఘవరావుకి టీటీడీ చైర్మన్ వస్తుందని పార్టీల కతీతంగా ఆర్యవైశ్యులందరూ సంతోషంగా ఉన్న సమయంలో ఒక్కసారిగా సిఎం జగన్మోహన్‌రెడ్డి నిరుత్సాహపరిచారని అన్నారు. సిఎం జగన్ నిజస్వరూపాన్ని ఆర్యవైశ్యులు గుర్తించాలని అన్నారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి - బల్లికురవ రూరల్

స్థానిక ఈర్లకొండ సమీపంలో శనివారం గుర్తు తెలియని మృతదేహం వెలికి తీశారు. పోకర్ణ గ్రానైట్ క్వారీ మేనేజర్ చంద్రశేఖర్ పోలీసులుకు వివరాలు తెలపటంతో ఎస్సై వారి బృందం సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈర్లకొండ నుండి పోకర్ణ క్వారీ, కృష్ణ సాయి గ్రానైట్ క్వారీలకు వెళ్లే మార్గంలో గ్రానైట్ రాళ్లు, చెట్ల పొదల్లో గుర్తుతెలియని పురుషుని (45) మృతదేహాన్ని వెలికి తీశారు. 15రోజుల క్రితమే చనిపోయి ఉంటాడని భావిస్తున్నారు. అనుమానాస్పద కేసుగా నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు.

మెయిన్ కెనాల్ పూర్తి చేయకుండా నీరెలా ఇస్తారు?

- ప్రశ్నించిన టిడిపి నాయకులు
- వెలుగొండ ప్రాజెక్టు పాదయాత్రను అడ్డుకున్న పోలీసులు
- ఎట్టకేలకు ప్రాజెక్టును సందర్శించిన పార్టీ శ్రేణులు


వెలుగొండ ప్రాజెక్టును పరిశీలిస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

మెయిన్ కాలువ పూర్తి చేయకుండా వెలిగొండ ప్రాజెక్టుకు నీరెలా ఇస్తారని టిడిపి మార్కాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి కందుల నారాయణరెడ్డి పేర్కొన్నారు. వెలుగొండ ప్రాజెక్టు మెయిన్ కాలువ వద్దకు దోర్నాల నుంచి నిర్వహిస్తున్న పాదయాత్రలో పాల్గొనేందుకు వచ్చిన కందుల నారాయణరెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ ప్రస్తుతం నిర్మించిన కాలువ కట్ట సాధారణ వర్షపాతానికే కొట్టుకుపోతుందని అన్నారు. రాష్ట్ర మంత్రులు అంబటి రాంబాబు, ఆదిమూలపు సురేష్‌లు రెండు ముంపు గ్రామాలకు ఆర్‌ఆర్ ప్యాకేజీ ఇచ్చి కేవలం ఐదు టిఎంసిల నీరు వదిలి సరిపెట్టుకోవాలని చూస్తున్నారని ఎద్దేవా చేశారు. మెయిన్ కాలువకు బండ్ నిర్మించకుండా నీరు ఇవ్వాలని చూస్తే గ్రామాలకు గ్రామాలే కొట్టుకుపోతాయన్నారు. వర్షపు నీటికే గండ్లు పడడం, కాలువలు తెగిపోవడం మనం చూస్తూనే ఉన్నామన్నారు. ఇదే విధంగా ప్రాజెక్టు పూర్తి చేయాలంటే మరో 20 సంవత్సరాలు పడుతుందని అన్నారు. టిడిపి యర్రగొండపాలెం నియోజక వర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రులు ఆదిమూలపు సురేష్, అంబటి రాంబాబుతో పాటు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కూడా ప్రాజెక్టును పూర్తి చేసి అక్టోబర్‌లో నీళ్లు వదులుతామని చెప్పారని, పనులు పూర్తి చేయకుండా నీరు ఎలా వదులుతారని ప్రశ్నించారు. వర్షం కురిస్తేనే కాలువకు గండ్లు పడుతున్నాయని చెప్పారు. టిడిపి ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టు మెయిన్ కాలువ నిర్మించేందుకు రూ.120 కోట్లు మంజూరు చేసిందన్నారు. ఆ నిధులు ఏమయ్యాయని ప్రశ్నించారు.

టిడిపి కార్యాలయంలో తీవ్ర ఉద్రిక్తత..

దోర్నాల నుంచి పాదయాత్రగా వెళ్లి ప్రాజెక్టు మెయిన్ కెనాల్‌ను సందర్శించేందుకు శనివారం పెద్దదోర్నాలలోని టిడిపి కార్యాలయంలో సిద్ధంగా ఉన్న నాయకులకు, పోలీసులకు మధ్య తీవ్ర ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. యర్రగొండపాలెం సిఐ మారుతీకృష్ణ ఆధ్వర్యంలో దోర్నాల, యర్రగొండపాలెం, పెద్దారవీడు మండలాల ఎస్‌ఐలు అంకమరావు, కోటయ్య, రాజేష్‌లు భారీగా పోలీసులతో వెళ్లి గూడూరి ఎరిక్షన్‌బాబుకు నోటీసులు అందజేశారు. డివిజన్‌లో 30 యాక్టు అమలులో ఉన్నందున పాదయాత్ర చేయడానికి వీలులేదంటూ అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు, టిడిపి నాయకులకు మధ్య ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. కందుల నారాయణరెడ్డి డొంక రోడ్ల గుండా పోలీసుల కళ్లు కప్పి దోర్నాలకు చేరుకున్నారు.

కటకానిపల్లి గ్రామం నుంచి..

తెలుగుదేశం పార్టీ యర్రగొండపాలెం, మార్కాపురం నియోజకవర్గాల ఇన్‌ఛార్జులు గూడూరి ఎరిక్షన్‌బాబు, కందుల నారాయణరెడ్డిల ఆధ్వర్యంలో ఐదు మండలాల పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మండలంలోని కటకానిపల్లి గ్రామం నుంచి కడపరాజుపల్లి వరకు వెలుగొండ ప్రాజెక్టు మెయిన్ కెనాల్‌ను సందర్శించారు. కాలువలో చిల్లచెట్లు పెరిగి గండ్లుపడి ఉండటాన్ని పరిశీలించారు. కందుల నారాయణరెడ్డి వీల్‌చైర్‌లో కూర్చొనే ప్రాజెక్టును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో దోర్నాల టిడిపి మండల కన్వీనర్ ఏరువ మల్లిఖార్జునరెడ్డి, టిడిపి నాయకులు మాబు, సుబ్బరత్నం, శేషాద్రి, నాగేంద్రబాబు, బాషా, గొట్టం శ్రీనివాసరెడ్డి, చేకూరి సుబ్బారావు, తోటా మహేష్‌నాయుడు, శనగా నారాయణరెడ్డి, సిపిఐ శ్రీనివాస్, కృష్ణగౌడ్, రామయ్య, ఆప్ నాయకులు సుదర్శన్, ఐదు మండలాల టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

భూ వివాదంపై తహాశీల్దారు విచారణ


గ్రామస్తులతో మాట్లాడుతున్న తహాశీల్దార్

ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్

మండలంలోని దర్శికుంట్ల గ్రామంలో ఇరువురి మధ్య నెలకొన్న భూవివాదంపై తహాశీల్దారు ఎస్‌కె నాగుల్‌మీరా శనివారం విచారణ చేపట్టారు. డీజీ పేట రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 190/5లో తమ పూర్వీకుల నుంచి 87 సెంట్ల వ్యవసాయ భూమిని దరిసికుంట్ల గ్రామానికి చెందిన పాలుగుళ్ల తిరుపతయ్య, పాలుగుళ్ల వెంగయ్యలు పట్టాలు పొంది ఉన్నారు. అయితే ఆ భూమిని పాలుగుళ్ల రామయ్య నుంచి తాను కొనుగోలు చేశానని తనకు చెందవలసిన భూమిలో వారు అక్రమంగా పట్టాలు పొంది తనను ఇబ్బందులు పెడుతున్నారని తనకు న్యాయం చేయాలంటూ దర్శికుంట్ల గ్రామానికి చెందిన బండారు ఏలియా ఆంధ్రప్రదేశ్ మైనార్టీస్ కమిషన్ చైర్మన్‌కు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై తహాశీల్దారు నాగుల మీరా శనివారం దర్శికుంట్ల గ్రామానికి వెళ్లి గ్రామస్తులను విచారించారు. ఆ భూమి తిరుపతయ్య వెంగయ్యల పూర్వీకులకు సంబంధించినదని భూ యజమానులకు తెలియకుండా ఎలా కొనుగోలు చేస్తారని గ్రామస్తులు తెలిపారు. ఈ వివాదాస్పద భూమిపై మరోసారి విచారణ చేపట్టి ఉన్నతాధికారులకు విచారణ నివేదికను అందజేయనున్నట్లు తహాశీల్దారు నాగుల్ మీరా తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో శివశంకర్, వీఆర్‌ఏ రామలింగయ్య, గ్రామపెద్దలు పాలుగుళ్ల రఘురామిరెడ్డి, ఇర్ల వెంకట కొండయ్య, పి నాగయ్య, పి గోపాల్ రెడ్డి, వాలంటీర్ శ్రీరాములు పాల్గొన్నారు.


మహిళ పోరుయాత్రలో మాట్లాడుతున్న రమాదేవి

సనాతన ధర్మమా..? సమాన ధర్మమా.?

ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి రమాదేవి

ప్రజాశక్తి- గిద్దలూరు రూరల్

కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ధర్మం సనాతన ధర్మమా.. సమాన ధర్మమా అని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి ప్రశ్నించారు. భారతదేశంలో మహిళలపై పెరుగుతున్న హింసను ఖండిస్తూ ఐద్వా ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో జూలై 28 నుండి ఆగస్టు 8 వరకు మహిళ పోరుయాత్ర నిర్వహిస్తు న్నారు. ఈ యాత్ర శనివారం గిద్దలూరుకు వచ్చింది. స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెంటర్‌లో ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి రమాదేవి ప్రజలనుద్దేశించి మాట్లాడారు. ఈ నెల ఎనిమిదిన విజయవాడలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బహిరంగ సభకు రాష్ట్రంలోని మహిళలంతా తరలిరావాలన్నారు. ఐద్వా రాష్ట్ర నాయకులు సావిత్రి, జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి, అధ్యక్షులు ఎస్‌డి షర్మిల, గిద్దలూరు డివైఎఫ్ఐ నాయకులు అల్లూరి స్వామి పాల్గొన్నారు.

పార్కు అభివృద్ధి పనులు త్వరలో పూర్తి చేయాలి


దరిశి పల్లెవనం పార్కులో ఆట వస్తువులను పరిసీలిస్తున్న ఎమ్మెల్యే మద్దిశెట్టి

ప్రజాశక్తి-దరిశి: స్థానిక పల్లెవనం పార్కు అభివృద్ధికి రూ.45 లక్షలు నిధులు విడుదలయ్యాయని, ఆ నిధులతో త్వరలో పనులు పూర్తి చేయాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టరు మద్దిశెట్టి వేణుగోపాల్ అన్నారు. శనివారం దరిశిలోని పల్లెవనం పార్కును, హిందూ, ముస్లిం, క్రిష్టియన్ శ్మశానాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ విలేకర్లతో మాట్లాడుతూ పార్కు అభివృద్ధికి మంజూరైన నిధులతో ఆట వస్తువులు, బాత్‌రూములు, పాడైన ఆటవస్తువులను మరమ్మతులు త్వరలో చేయాలని కమిషనరు మహేశ్వరరావును, ఫారెస్ట్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా శ్మశానాలకు కూడా హద్దులు ఏర్పాటు చేసి వాటిలోని చెట్లను తొలగించి శుభ్రం చేయాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సాయంత్రం 18వ వార్డులో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనరు వెన్నపూస వెంకటరెడ్డి, కార్పొరేషన్ డైరెక్టరు కుమ్మిత అంజిరెడ్డి, కౌన్సిలర్లు విసిరెడ్డి, మోహన్‌రెడ్డి, నాయకులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, హరీష్, అచ్చయ్య, యర్రయ్య, రమణారెడ్డి పాల్గొన్నారు.


దొనకొండ జడ్‌పి ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

ప్రజాశక్తి-దొనకొండ: దాదాపు 47 సంవత్సరాల క్రిందట వారంతా ఒకే పాఠశాలలో చదివారు. తర్వాత ఎక్కడెక్కడో ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో స్థిరపడ్డారు. కొందరు పదవీ విరమణ సయితం పొందారు. శనివారం దొనకొండ జడ్పీ ఉన్నత పాఠశాలలో 1976-77 సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు గెట్‌టుగెదర్ కార్యక్రమం పూర్వ విద్యార్థి కృపానందం అధ్యక్షతన నిర్వహించుకున్నారు. ఒకరునొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ, కుటుంబ సభ్యుల బాగోగులు తెలుసుకున్నారు. అప్పటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఎక్కడెక్కడో ఉన్న నాటి స్నేహితులు దాదాపు 47 ఏళ్ల తర్వాత దెగ్గరగా కలుసుకోవటం ఎంతో సంతోషకరంగా ఉందని పలువురు చర్చించుకున్నారు. ఈ కలయికకు కృపానందం, బ్రహ్మయ్య, నాగమణి ప్రధాన పాత్ర పోషించినట్లు తెలిపారు. అనంతరం భోజనాలు చేసుకొని, గ్రూప్ ఫొటోలతో సరికొత్త జ్ఞాపకాలను పదిలం చేసుకున్నారు.



ర్యాలీని ప్రారంభిస్తున్న డాక్టర్ గీతిక

తల్లిపాలు బిడ్డకు శ్రేష్టం: డాక్టర్ ఎస్‌వి గీతికారెడ్డి

ప్రజాశక్తి-పొదిలి: పుట్టిన బిడ్డకు తల్లిపాలు ఎంతో శ్రేష్టమైనవని స్థానిక ఉడుముల వైద్యశాల వైద్యురాలు డాక్టర్ ఎస్‌వి గీతికారెడ్డి అన్నారు. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా ఉడుముల హాస్పటల్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీని ఆమె ప్రారంభించిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాలలో శిశువు ఎదుగుదలకు అవసరమైన అనేక రకాల పోషకాలు ఉంటాయన్నారు. ఈ సందర్భంగా ఉడుముల హాస్పిటల్ నుంచి పెద్ద బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యశాల నిర్వాహకులు డాక్టర్ ఉడుముల అశోక్‌రెడ్డి, డాక్టర్ నీహారిక, డాక్టర్ జీవన్‌రెడ్డి, ఉడుముల హాస్పిటల్ మేనేజర్ హరినాథ్‌రెడ్డి, గీతాంజలి పాఠశాల విద్యార్థులు, ఉడుముల హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి పుట్లూరి కొండారెడ్డి

రాహుల్‌గాంధీకి స్టే రావడం సంతోషదాయకం

ప్రజాశక్తి-దరిశి: సుప్రీంకోర్టులో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ మీద పరువునష్టం దావాలో పడిన శిక్షకు స్టే ఇస్తూ తీర్పు చెప్పిన సందర్భంగా దరిశి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పుట్లూరి కొండారెడ్డి ప్రజాస్వామ్యంలో న్యాయం గెలుస్తుందని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికలలో బిజెపిని ప్రజలు తిప్పికొడతారన్నారు. ఈ కార్యక్రమంలో కర్నా పుల్లారెడ్డి, సాయికృష్ణ పాల్గొన్నారు.

9న శ్రామిక జన గర్జన

ప్రజాశక్తి-దరిశి: ఈ నెల 9న విజయవాడలో జరిగే శ్రామిక జనగర్జనను జయప్రదం చేయాలని ఎఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె హనుమంతరావు అన్నారు. దరిశిలోని గుజ్జుల సరళాదేవి భవనంలో ఎఐటియుసి కార్మిక అనుబంధ సంఘాలతో జూపల్లి కోటేశ్వరరావు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు కె ఆంజనేయులు, కాశిరెడ్డి, బుచ్చయ్య, శ్రీను, బాలరాజు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాలి

ప్రజాశక్తి-దరిశి: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పెంచాలని టిడిపి మాజీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు పరిటాల సురేష్ అన్నారు. మండలంలోని చందలూరులో పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఆయన మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అచ్చయ్య, శ్రీను, కాంతారావు, లక్ష్మయ్య, మహిళలు పాల్గొన్నారు.


వృద్ధులకు అన్నదానం చేస్తున్న చింతలపూడి శ్రీనివాసరెడ్డి

వృద్ధులకు అన్నదానం

ప్రజాశక్తి-దరిశి: స్థానిక కురిచేడు రోడ్‌లోని షిర్డిసాయిబాబా వృద్ధాశ్రమంలో వృద్ధులకు మండలంలోని బసిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ చింతలపూడి శ్రీనివాసరెడ్డి ధర్మపత్ని సుబ్బలక్ష్మమ్మ అన్నదానం చేశారు. చింతలపూడి శ్రీనివాసరెడ్డి తండ్రి వెంకటరెడ్డి వర్ధంతి సందర్భంగా అన్నదానం చేశారు. కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి : సిఐటియు

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 7వ తేదీన జరిగే చలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) జిల్లా గౌరవ అధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా కార్యాలయంలో యూనియన్ నగర విస్తృత సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి యూనియన్ నగర అధ్యక్షులు కెగోపి అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా చీకటి శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ మున్సిపాలిటీలోని వివిధ విభాగాలలో పనిచేస్తూ ఆప్కాస్‌లో ఉన్న కార్మికులందరిని రెగ్యులర్ చేయాలని,



సమావేశంలో మాట్లాడుతున్న చీకటి శ్రీనివాసరావు

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరుతూ ఛలో కలెక్టరేట్ ముట్టడి కార్యమ్రాన్ని చేపట్టినట్లు తెలిపారు. సిఐటియు నగర కార్యదర్శి టి మహేష్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులను ఆప్కాస్‌లోకి తీసుకున్న తరువాత ప్రభుత్వ ఉద్యోగులుగా చూపిస్తున్నారని తెలిపారు. పర్యావసానంగా ప్రభుత్వం ప్రకటించిన నవరత్న పథకాల్లో ఏ ఒక్క రత్నం కూడా కార్మికులకు అందడంలేదన్నారు. యూనియన్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇంజినీరింగ్ విభాగంలో పనిచేస్తున్న కార్మికులకు స్కిల్డ్, సెమి స్కిల్డ్ ప్రకారం వేతనాలు ఇవ్వాలని కోరారు. కార్మికుల విధులను 62 సంవత్సరాలకు పెంచాలన్నారు. సమావేశంలో యూనియన్ నగర వర్కింగ్ సెక్రటరీ శ్రీరామ శ్రీనివాసరావు, నగర కార్యదర్శి యు.రత్నకుమారి, నాయకులు టి.విజయ, రంపతోటి శ్రీనివాసరావు, సిహెచ్.సింహాద్రి, ఆర్.రాములు, పద్మ, రమాదేవి, దివ్య, తదితరులు పాల్గొన్నారు.

ఇబ్బంది పెడితే చర్యలు: సీఐ

ప్రజాశక్తి-సింగరాయకొండ: చిత్తూర్ జిల్లా, పుంగనూరులో జరిగిన ఘటన సందర్భంగా ఎవరైనా ప్రజలకు ఇబ్బంది కలిగే విధంగా ప్రవర్తిస్తే చర్యలు తప్పవని సింగరాయకొండ సిఐ దాచేపల్లి రంగనాథ్ శనివారం హెచ్చరించారు. సింగరాయ కొండ సర్కిల్ పరిధిలోని సింగరాయకొండ, టంగుటూరు, జరుగుమల్లి మండలాల్లో ఏ రాజకీయ పార్టీ వారు గానీ, స్వచ్ఛంద సంస్థల వారు గాని, మరి ఏ ఇతర సంస్థల వారు గానీ రోడ్డు మీదకు లేదా పబ్లిక్ ప్రాంతాలకు వచ్చి శాంతియుతంగా నిరసన తెలపడం, రాస్తారోకోలు చేయడం, ధర్నాలు చేయడం వంటి చర్యలకు పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



మొక్కలు నాటిన డాక్టర్ ఉగ్ర

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత: ఉగ్ర

ప్రజాశక్తి-కనిగిరి

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని కనిగిరి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్, సత్తెనపల్లి పరిశీలకులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలియజేశారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ కన్నా లక్ష్మీనారాయణతో కలిసి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతిని కాపాడుకోవటం మానవాళికి ఎంతో అవసరమని తెలిపారు.



ఆర్ కృష్ణయ్యను కలిసిన మున్సిపల్ చైర్మన్

బీసీ భవన నిర్మాణానికి చేయూతనివ్వండి

ప్రజాశక్తి-గిద్దలూరు: నగర పంచాయతీ మున్సిపల్ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య బీసీ జాతీయ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్యను శనివారం కలిశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య ఆర్ కృష్ణయ్యతో మాట్లాడుతూ పట్టణంలోని బీసీ భవన నిర్మాణానికి కృషి చేయాలని కోరగా స్పందించిన ఆర్ కృష్ణయ్య నూతన బీసీ భవనానికి రూ.50 లక్షల రూపాయలు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. వైసీపీ నాయకులు నారాయణరెడ్డి ఉన్నారు.

రేగులచెలక భూముల సర్వే

ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్: కనిగిరి ఆర్డీవో కార్యాలయం అధికారుల ఆధ్వర్యంలో శనివారం మండలంలోని రేగులచెలక రెవెన్యూలో భూములు సర్వే చేశారు. మండలంలోని రేగులచెలక రెవెన్యూలో 224లో భూముల్లో ఇతర గ్రామాలకు చెందిన అనేకమంది అక్రమంగా పట్టాలు పొందారని, దీనిపై విచారణ చేపట్టి గ్రామంలోని పేదలకు న్యాయం చేయాలని సర్పంచి బత్తుల కృష్ణకుమారి, రమణయ్య ఉన్నతాధికారులకు చేసిన ఫిర్యాదు మేరకు ఆర్డిఓ అజయ్ కుమార్ ఆదేశాలతో ఆర్డీవో కార్యాలయ అధికారులు శనివారం ఎంజాయ్‌మెంట్ సర్వే నిర్వహించారు. 224 సర్వే నెంబర్లు 404 ఎకరాలు సెటిల్మెంట్ భూమి ఉండక 336 ఎకరాల భూమి ల్యాండ్ సీలింగ్ పోగా మిగిలిన భూమికి ఎంజాయ్‌మెంట్ సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ సర్వే ఆఫ్ ఇన్‌స్పెక్టర్ శ్రీరాములు, ఆర్డీవో కార్యాలయం డిప్యూటీ తహశీల్దారు రమేష్, స్థానిక తహశీల్దారు ఎస్‌కె నాగుల్ మీరా, సచివాలయం సర్వేయర్లు పాల్గొన్నారు.

తోటివారి పట్ల స్నేహభావంతో మెలగాలి

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి పట్టణంలోని ఐకిడ్స్ పాఠశాలలో శనివారం ఫ్రెండ్సిప్‌డే వేడుకలను పాఠశాల డైరెక్టర్ ఎస్‌కె రజియా, ప్రిన్సిపాల్ ఎస్‌కె షరీఫ్‌ల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తోటివారిపట్ల స్నేహంగా మెలగాలని, సత్‌ప్రవర్తన కలిగి ఉండాలని వారు చిన్నారులకు సూచించారు. చిన్నారులు ఒకరికొకరు ఫ్రెండ్సిప్ బ్యాండ్‌లను కట్టుకొని నృత్యాలు చేస్తూ అలరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మైమూన్, వరలక్ష్మి, అమిరున్, సంధ్య, జబిన, ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

చిన్నతనం నుంచే సేవాగుణాన్ని అలవరుచుకోవాలి

ప్రజాశక్తి-కనిగిరి

చిన్నతనం నుంచే సేవాగుణాన్ని అవరుచుకోవాలని కనిగిరి బ్రాహ్మణ సంఘం మాజీ అధ్యక్షులు పి సత్యగోపాల్ తెలియజేశారు. సిఎస్‌పురం పంచాయతీ సెక్రటరీ సింగంపల్లి రాంప్రసాద్ కుమార్తె సరయు జన్మదిన వేడుకలను కనిగిరి పట్టణంలోని వృద్ధాశ్రమం, ఎస్‌కెఆర్ బధిరుల పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారి భోజనం సదుపాయం ఏర్పాటు చేయటంతోపాటు వృద్ధులకు 15 దుప్పట్లు, 9 నైటీలను పంపిణీ చేశారు. ఆడంబరాలకు పోకుండా ఎదుటివానికి సాయం అందించాలనే మంచి ఉద్దేశంతో పుట్టిన రోజున సేవా కార్యక్రమం నిర్వహించటం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ రాంప్రసాద్ కుటుంబ సభ్యులు, బ్రాహ్మణ సంఘం నాయకులు పాల్గొన్నారు.

నేడు రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-సింగరాయకొండ: సింగరాయకొండ రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులకు ఆదివారం ప్రధాని నరేంద్రమోడీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శంకుస్థాపన చేయనున్నారు. సింగరాయకొండ రైల్వేస్టేషన్ అభివృద్ధికి మోడల్ రైల్వేస్టేషన్ నిలిపేందుకు రూ.25 కోట్ల రూపాయలు కేటాయించారు. అమృత్ భారత్ స్టేషన్లో భాగంగా దేశవ్యాప్తంగా 508 రైల్వేస్టేషన్ల అభివృద్ధిలో సింగరాయకొండ రైల్వేస్టేషన్ ఉంది. ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు ప్రధాని నరేంద్రమోడీ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న నేపథ్యంలో రైల్వే శాఖ అధికారులు సింగరాయకొండలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. రైల్వేస్టేషన్ అభివృద్ధికి సలహాలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అభివృద్ధి సలహాలపై విద్యార్థులకు ఇప్పటికే పరీక్ష కూడా నిర్వహించామని, వాళ్లకు బహుమతులు కూడా అందజేస్తామని రైల్వే అధికారులు తెలిపారు.

సర్వేపై నిర్లక్ష్యం వహించే బిఎల్‌ఓలపై చర్యలు

ప్రజాశక్తి-టంగుటూరు: ఓటరు జాబితాలు పారదర్శకంగా ఉండేందుకై నిర్వహించే ఇంటింటి సర్వేపై నిర్లక్ష్యం వహించే బిఎల్‌ఓలపై చర్యల కోసం కలెక్టర్‌కు రిపోర్టు పంపనున్నట్లు తహశీల్దార్ కొల్లిపోయిన సంజీవరావు హెచ్చరించారు. శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం సమావేశపు హాలులో ఇంటింటి సర్వే పురోగతిపై బిఎల్‌ఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితాలో నమోదులు, మార్పులు, చేర్పులు, ఇతర అవకతవకలపై బిఎల్‌ఓలు సమగ్రంగా సర్వే నిర్వహించాలని చెప్పారు. కొందరు బిఎల్‌ఓల పనితీరుతో నిర్దేశిత లక్ష్యాలను చేరుకోలేకపోతున్నట్లు ఆయన ఆసహనం వ్యక్తం చేశారు. అందరూ కష్టపడి పని చేస్తేనే లక్ష్యాలను చేరుకోగలమని బిఎల్‌ఓలకు దిశా నిర్దేశం చేశారు. ఏరోజు పని విధానంపై ఆ రోజే తహశీల్దార్ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని సంజీవరావు బిఎల్‌ఓలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉప తహశీల్దార్ జె శ్రీనాథ్, ఈఓపీఆర్డీ నర్రా జగదీష్ బాబు, ఏఎస్‌ఓ ఓ శ్రీవాణి, బిఎల్‌ఓలు పాల్గొన్నారు.

టంగుటూరులో 144వ సెక్షన్ అమలు

ప్రజాశక్తి-టంగుటూరు: రెండు రోజుల క్రితం చిత్తూరు జిల్లా పుంగనూరులో జరిగిన రాజకీయ పార్టీల ఘటన నేపథ్యంలో ప్రధానమైన ఇరు పార్టీల నడుమ వివాదాలు జరిగే అవకాశాలు ఉన్నట్లు నిఘా వర్గాల సమాచారంతో టంగుటూరు మండలంలో ఈనెల 5, 6 తేదీలలో 144వ సెక్షన్ అమలులో ఉన్నట్లు తహశీల్దార్ కొల్లిబోయిన సంజీవరావు పేర్కొన్నారు. తహశీల్దార్ 144వ సెక్షన్ ప్రకటన నేపథ్యంలో శనివారం టంగుటూరులో పోలీసులు భారీగా మోహరించారు. టంగుటూరు కొండపి రోడ్డులోని వైసీపీ కార్యాలయం, సింగరాయకొండ రోడ్డులోని టిడిపి కార్యాలయాల వద్ద తహశీల్దార్ ఆదేశాలతో పోలీసులు భారీగా బందోబస్తు చర్యలు చేపట్టారు. సింగరాయకొండ సీఐ దాచేపల్లి రంగనాథ్ ఆధ్వర్యంలో వైసీపీ కార్యాలయం వద్ద టంగుటూరు సింగరాయకొండ ఎస్‌ఐలు షేక్ ఖాదర్‌బాషా, తుళ్లూరు శ్రీరామ్‌లతో పాటు 15 మంది స్పెషల్ పార్టీ పోలీసులను బందోబస్తు నిమిత్తం



టంగుటూరు వైసీపీ కార్యాలయం వద్ద మోహరించిన పోలీసులు

ఉంచారు. అదేవిధంగా టీడీపీ కార్యాలయం వద్ద జరుగుమల్లి, ఒంగోలు టూ టౌన్ ఎస్‌ఐలు వెంకటేశ్వరరావు, సాంబశివరావులతో పాటు మరో 10 మంది పోలీసు సిబ్బందిని నియమించారు. టంగుటూరు బస్‌స్టాప్ సెంటర్ కూడలిలో సీఐ దాచేపల్లి రంగనాథ్ సిబ్బందితో స్వయంగా పరిస్థితిని పర్యవేక్షించారు. టంగుటూరులో రాజకీయ పార్టీల నడుమ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకునే అవకాశం లేనప్పటికీ అన్ని ప్రధాన సెంటర్లలో పోలీసులు భారీగా మోహరించడంతో సామాన్యులు సైతం ఆందోళన చెందుతున్న పరిస్థితి టంగుటూరులో నెలకొంది.

9న నిరసనలు జయప్రదం చేయండి : కెవిపిఎస్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

క్విట్ ఇండియా ఉద్యమం స్ఫూర్తితో ఈనెల 9 తేదీన ఒంగోలులో అన్ని దళిత, ప్రజా సంఘాలతో కలిపి కలెక్టరేట్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద చేయనున్న నిరసన కార్యక్రమం జయప్రదం చేయాలని చర్చా వేదిక తీర్మానించింది. శనివారం స్థానిక ఎల్ బి జి భవనంలో దళితులు ఎదుర్కొంటున్న కుల వివక్ష, సమస్యలపై దళిత రక్షణ భేరి యాత్ర కెవిపిఎస్, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపట్టబోతున్న నేపథ్యంలో చాప్టర్ డిమాండ్లపై శనివారం చర్చా వేదిక నిర్వహించారు. ఈ చర్చా వేదికకు కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి రఘురామ్ అధ్యక్షత వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి వ్యవసాయ కార్మికం సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి తన మతోన్మాద ఎజెండాను శరవేగంగా అమలు చేస్తుందని, అందుకు నేడు మణిపూర్ రాష్ట్రమే



చర్చావేదికలో మాట్లాడుతున్న కంకణాల ఆంజనేయులు

నిదర్శనమన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీపతి ప్రకాశం, ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ రాష్ట్ర అధ్యక్షులు పాలడుగు విజయేంద్ర బహుజన్, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బిల్లా చెన్నయ్య, దళిత సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు చప్పిడి వెంగళరావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలతో దళితులపై దాడులు రోజురోజు పెరుగుతున్నాయని అన్నారు. కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వి. బాలకోటయ్య, దళిత సేన రాష్ట్ర అధ్యక్షులు పీకా మధుసూదన్ రావు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కెఎఫ్ బాబు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ వినోద్, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాల పేరుతో పెద్ద ప్రచారం చేసుకుంటుందని భూ పంపిణీ పథకాన్ని పదవ రత్నంగా ఎందుకు చేర్చలేకపోతున్నారన్నారు. ఈనెల 9న క్విట్ ఇండియా ఉద్యమం స్ఫూర్తితో జిల్లా కేంద్రంలో అన్ని దళిత, ప్రజా సంఘాలతో కలిపి కలెక్టరేట్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద క్విట్ కులవివక్ష – క్విట్ మతోన్మాదం పేరుతో నిరసన కార్యక్రమం చేయాలని చర్చావేదికలో తీర్మానించారు. చర్చావేదికలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు కంకణాల వెంకటేశ్వర్లు, ఉబ్బా వెంకటేశ్వర్లు, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అత్తంటి శ్రీనివాసరావు, వి మోజేష్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి 7
ఆదివారం 6 ఆగస్టు 2023

ఓటరు సవరణలో అప్రమత్తంగా ఉండాలి

- అర్హులైన ఓట్లను తొలగించే అధికారం ఎవరికి లేదు
- చంద్రబాబు పర్యటన విజయవంతం చేయండి
- టిడిపి బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి


సమావేశంలో మాట్లాడుతున్న ఏలూరి సాంబశివరావు

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

ఓటరు సవరణలో బూత్ లెవెల్ ఏజెంట్లు అందరూ అప్రమత్తంగా వ్యవహరించాలని టిడిపి బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కోరారు. తన క్యాంప్ కార్యాలయంలో టిడిపి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్ ఇంచార్జిలు, సీనియర్ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఎన్నికలకు ఓటరు సవరణ ప్రక్రియ కీలకమన్నారు. అర్హులైన ఓట్లను తొలగించే అధికారం ఎవరికి లేదన్నారు. దేశంలో ఎక్కడైనా ఓటు వినియోగించుకునే హక్కు రాజ్యాంగం కల్పించిందన్నారు. స్థానికంగా ఉండే వారికి మాత్రమే ఓటు హక్కు ఉందనే ఊహాజనిత కల్పితాలు అవస్తవమన్నారు. ఉద్యోగ అవకాశాల కోసం, వలస వెళ్లిన వారందరికీ స్వగ్రామంలో ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఉందన్నారు. దేశంలో ఎక్కడైనా ఒకచోట ఓటు హక్కు వినియోగించుకోవచ్చని తెలిపారు. ఓటరు సవరణకు నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ప్రతి బిఎల్ఏ ఓటరు సవరణలో పాల్గొనే అవకాశం ఉందన్నారు. నిర్భయంగా ఓట్లను పరిశీలించవచ్చని అన్నారు.

అసమర్థ ప్రభుత్వంపై పోరు : ప్రాజెక్టుల నిర్వహణలో ప్రభుత్వం అసమర్థత వైఫల్యాలను ఎండగట్టేందుకు టిడిపి అధినేత చంద్రబాబు సాగునీటి ప్రాజెక్టులపై యుద్ధభేరికి శ్రీకారం చుట్టారన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని గుండ్లకమ్మ ప్రాజెక్టు సందర్శనకు వస్తున్నారని అన్నారు.

అధినేత చంద్రబాబు పర్యటన ఇలా : టిడిపి అధినేత చంద్రబాబు ఈ నెల 6న ఆదివారం ఉదయం 10:30 గంటలకు నెల్లూరు నుండి రోడ్డుమార్గాన మధ్యాహ్నం 1:30గంటలకు ఉమ్మడి ప్రకాశంజిల్లా మద్దిపాడు మండలం గుండ్లకమ్మ ప్రాజెక్టు వద్దకు చేరుకుంటారని తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 2గంటల నుండి 3గంటల వరకు మల్లవరంలోని ఆర్యవైశ్య సామాజిక భవనంలో మీడియా ప్రతినిధులు, నేతలతో సమావేశం అవుతారని తెలిపారు. మధ్యాహ్నం 3గంటలకు గుండ్లకమ్మ ప్రాజెక్టును పరిశీలిస్తారని తెలిపారు. ఆ తర్వాత బహిరంగసభలో పాల్గొంటారని తెలిపారు. బాపట్ల పార్లమెంటు పరిధిలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, అనుబంధ విభాగాల నేతలు, ముంపు గ్రామాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.


గిరిజనులతో మాట్లాడుతున్న పర్రె కోటయ్య

గిరిజనులకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలి

ప్రజాశక్తి - బాపట్ల రూరల్

మండలంలోని సూర్యలంక అడవి పంచాయతీలో 20ఏళ్లుగా నివాసం ఉంటున్న గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని అఖిల భారత గిరిజనుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు పర్రె కోటయ్య కోరారు. ఇటీవల వారి గుడిసెలను పీకేయడంతో ఇళ్లు లేకుండా పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వాళ్లందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చేంతవరకు పోరాడుతామని అన్నారు. బాధితులను ఆయన శనివారం పరామర్శించి నిత్యవసర సరుకులు, కూరగాయలు అందజేశారు. గిరిజనులకు నెలకు ఒకసారి తన వంతుగా నిత్యవసర సరుకులు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.


నేరసమీక్ష చేస్తున్న సిఐ సూర్యనారాయణ

పెండింగ్ కేసులపై సమీక్ష

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

సర్కిల్ పరిధిలోని ఇంకొల్లు, చిన్నగంజాం, కారంచేడు స్టేషన్ల ఎస్ఐలు, స్టేషన్ రైటర్స్, కానిస్టేబుల్‌లతో నేర సమీక్ష సమావేశం సిఐ సూర్యనారాయణ నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న కేసులు పరిష్కరించాలని అన్నారు. పెండింగ్ ఎన్‌బిడబ్ల్యులపైన ప్రత్యేకించి ట్రయిల్ మానిటరింగ్ కేసులపైన అధికారులకు తగు సూచనలు చేశారు. లా అండ్ ఆర్డర్‌పై చర్చించి సూచనలు చేశారు.

చిన్న రోడ్ల మధ్యలో డివైడర్లు తొలగించాలి

- ట్రాఫిక్‌కు అడ్డంగా ఇరుకు రోడ్లలో డివైడర్లు
- ఇబ్బందులు పడుతున్న పట్టణ ప్రజలు
- కమిషనర్‌కు విన్నవించిన నాయకులు


కమిషనర్‌కు వినతి పత్రం ఇస్తున్న నాయకులు

ప్రజాశక్తి - చీరాల

ట్రాఫిక్ నియంత్రించేందుకు ఏర్పాటు చేసిన డివైడర్లు అంతరాయంగా ఉన్నాయని, తక్షణమే వాటిని తొలగించాలని దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ జిలాని పేర్కొన్నారు. మసీదు సెంటర్లో ఉన్న డివైడర్ల వద్ద వాహన దారుల సమస్యలపై కొద్దిసేపు నిరసన వ్యక్తం చేశారు. పట్టణంలో రోడ్ల విస్తీర్ణతను బట్టి రహదారి మధ్యలో డివైడర్లను ఏర్పాటు చేయాలని అన్నారు. మసీదు సెంటర్ నుండి గడియార స్తంభం సెంటర్ వరకు ఉన్న రహదారిలో డివైడర్‌తో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మసీదు సెంటర్ మలుపులో ప్రమాదాలు జరిగాయని తెలిపారు. నిత్యం రాకపోకలకు ఆ మార్గాన్ని వినియోగిస్తుంటారని అన్నారు. అయితే ఇరుకు రహదారిలో డివైడర్లను ఏర్పాటు చేయడంతో పెద్ద వాహనాలు వచ్చినప్పుడు ట్రాఫిక్ నిలిచిపోతుందని అన్నారు. పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడం హర్షించదగిన విషయమే అయినప్పటికీ రోడ్డు విస్తీర్ణాన్ని బట్టి చర్యలు తీసుకోవాలని అన్నారు. దీనిపై మునిసిపల్, పోలీస్ అధికారులు దృష్టి సారించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డికి వినతి పత్రం అందజేశారు.

ఎందుకు స్పందించడం లేదు?

ప్రజాశక్తి - బాపట్ల


గుదే రాజారావు

అనేక ప్రజాసంఘాలు నిరసన ర్యాలీలు నిర్వహించారు. కానీ ఎంఎల్ఏ కోన రఘుపతి, టిడిపి ఇంచార్జ్ వేగేశన నరేంద్రవర్మ ఎందుకు స్పందించలేదని అంబేద్కర్ యువజన సంఘం కన్వీనర్ గుదే రాజారావు శనివారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు. ప్రతి ఏటా ఐక్య క్రిస్టియన్ పేరుతో రఘుపతి చేసే ఉత్సవం దళిత క్రైస్తవులపై కపట ప్రేమగా భావించాల్సి వస్తుందని అన్నారు. టిడిపి, జనసేన నేతల స్పందన లేదని పేర్కొన్నారు. దళిత క్రైస్తవుల ఓట్ల కోసం వెంపర్లాడే నాయకులు మణిపూర్‌లో దళిత క్రైస్తవులపై జరుగుతున్న దాడులను కనీసం ఖండించిన పాపాన పోలేదన్నారు. ఈ మూడు పార్టీలకు వచ్చే ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెప్తారని పేర్కొన్నారు.

ఉపాధ్యాయులకు వేతనాలు ఇవ్వాలి

ప్రజాశక్తి - పంగులూరు

బదిలీలు, పదోన్నతులు, రీ అపోర్షన్ ద్వారా సర్దుబాటు జరిగిన ఉపాధ్యాయులందరికీ తక్షణమే జీతాలు చెల్లించాలని కోరుతూ ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయంలో శనివారం వినతిపత్రం అందజేశారు. ఏపీటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి సిహెచ్ చెంచురామారావు మాట్లాడుతూ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు నిరసన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 55వేల మంది ఉపాధ్యాయులు బదిలీలు, పదోన్నతులు పొందారని తెలిపారు. వీరిలో అనేక మంది రీ అపోర్షన్ ద్వారా సర్దుబాటు చేశారని అన్నారు. వందలాది పాఠశాలల్లో హెచ్ఎం పోస్టులు రద్దయ్యాయని తెలిపారు. అలాంటి పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు నెల వారీ జీతాలు లేవని తెలిపారు. కొత్తగా నియమించిన ఎంఈఓ -2 పోస్టులలో ఉన్న వారికి కూడా సాంకేతిక సమస్యతో వారికి కూడా జీతాలు లేవని తెలిపారు. ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉందన్నారు. తక్షణమే జీతాలు చెల్లించాలని వినతి పత్రంతో కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ మండల అధ్యక్షుడు ఎస్‌కె రహమతుల్లా, సభ్యులు ఆర్‌వి సుబ్బారావు, బాచిన నారాయణ, వెంకటరావు, మస్తాన్ వలీ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బాపట్ల రూరల్ : జూన్ నెలలో ఉపాధ్యాయ బదిలీలు, ప్రమోషన్లు పొందిన వారికి రెండు నెలలుగా జీతాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ భాష అన్నారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద శనివారం నిరసన తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశామన్నారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు కె శ్రీనివాసరావు, టి శ్రీనివాసరావు, సీనియర్ కార్యకర్తలు బాలాజీ, విజయబాబు, అనుమిల్లి జ్యోతారావు, సురా విజయబాబు పాల్గొన్నారు.

ఎన్‌సిసి క్యాడెట్ల ఎంపిక

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

స్థానిక జెడ్‌పి ఉన్నత పాఠశాలలో 23వ ఆంధ్ర బెటాలియన్ ఎన్‌సిసి కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ సునీల్ గౌతమ్ ఆదేశాల మేరకు పాఠశాల విద్యార్థులను ఎన్‌సిసిలో చేర్చుకొనుటకు ఎన్‌సిసి ఆఫీసర్ అలవలపాటి శ్రీమన్నారాయణ ఆధ్వర్యంలో క్యాడెట్స్ ఎంపిక జరిగినది. కార్యక్రమంలో ఆర్మీ స్టాఫ్ సుబేదార్ మహేష్ కుమార్, హవల్దార్ గాలయ్య పోటీ పరీక్షలను నిర్వహించి విద్యార్థులను ఎంపిక చేశారు. ఎంపిక కాబడిన విద్యార్థులను పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం టి ఆదినారాయణ అభినందించారు.

నేడు సంకీర్తన

ప్రజాశక్తి - చీరాల

ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహిస్తున్నట్లు ఆధ్యాత్మిక పీఠం అధ్యక్ష, కార్యదర్శులు వి వెంకట్రావు, ఎంఎస్ ప్రసాదరావు ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 5.30 గంటలకు స్వర్ణరోడ్డులోని లయన్స్ క్లబ్ సర్వీస్ ట్రస్ట్ భవనంలో సంకీర్తన కార్యక్రమం ఉంటుందన్నారు. అనంతరం 6.30 గంటలకు చంద్రశేఖరేంద్ర సరస్వతి మహాస్వామి జీవిత చరిత్రపై పొన్నూరు వెంకట శ్రీనివాసులు చేత ఉపన్యాసం ఉంటుందన్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాద వినియోగిస్తామని తెలిపారు. ఆధ్యాత్మిక ప్రియులందరూ హాజరు కావాలని కోరారు.

జారి పడి వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి - చీరాల

మండలంలోని జాండ్రపేటలో రైలు నుండి జారిపడి గుర్తు తెలియని వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. 108 సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం సుమారు 40ఏళ్ల వయస్సుగల వ్యక్తి రైలు నుంచి ప్రమాదవశాత్తూ పడటంతో తలకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు చూసి 108కి సమాచారాన్ని అందజేశారు. సమాచారం అందుకున్న సిబ్బంది క్షతగాత్రుడికి ప్రాథమిక చికిత్స చేస్తూ చీరాల ఏరియా ఆసుపత్రికి తరలించారు. బాధితుడి వద్ద విజయవాడ - చెన్నై రైలు టిక్కెట్టు ఉంది. అపస్మారక స్థితిలో ఉండటంతో పూర్తివివరాలు తెలియలేదు.

స్నేహం భవితకు మార్గం కావాలి

ప్రజాశక్తి - బాపట్ల


అవగాహన సదస్సులో జడ్జి వాణి

విద్యార్థుల మధ్య స్నేహ సంబంధాలు, పరిచయాలు భవితకు మార్గం చూపేవిగా ఉండాలని జిల్లా జడ్జి జి వాణి అన్నారు. బాపట్ల మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన యాంటీ ర్యాగింగ్‌కు న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె మాట్లాడారు. ర్యాగింగ్‌కు దూరంగా ఉండి సత్ప్రవర్తనతో మెలగాలని అన్నారు. భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు భీమా లీలాకృష్ణ, న్యాయవాదులు పూట్ల రామారావు, బి రామ్మూర్తి నాయుడు, వై భాస్కరగౌడ్, డాక్టర్ పి సందీప్, డాక్టర్ డి డేవిడ్, ఎస్ఎం రఫీ, ప్రిన్సిపల్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఓటర్లుగా కాదు నాయకులుగా ఎదగాలి

ప్రజాశక్తి -రేపల్లె


జనసేనలో చేరిన నాగరాజు

బడుగు, బలహీన వర్గాలవాళ్లు రాజకీయంగా ఎదిగేందుకు జనసేన చక్కని వేదికని జనసేన పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్ అన్నారు. స్థానిక జనసేన కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బలహీన వర్గాలు ఓటర్లుగా కాకుండా నాయకులుగా ఎదగాలని తమ అధినేత పవన్ కళ్యాణ్ ఇచ్చిన పిలుపు మేరకు పలువురు పార్టీలో చేరుతున్నారని తెలిపారు. పట్టణంలోని 13వ వార్డుకు చెందిన వడ్డెర సంఘం అధ్యక్షులు తిరుపతి నాగరాజు జనసేన సిద్ధాంతాలకు ఆకర్షితులై పీఏసీ ఛైర్మన్, జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జనసేనలో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో జనసేన నాయకులు బత్తుల మల్లి, రాజశేఖర్, దేవగిరి శంకర్, పరిశా పవన్ కళ్యాణ్, పల్లపు బాలయ్య పాల్గొన్నారు.


యుటిఎఫ్ సభ్యత్వ నమోదు చేస్తున్న ఉపాధ్యాయులు

యుటిఎఫ్ సభ్యత్వ నమోదు పూర్తి

ప్రజాశక్తి - పంగులూరు

యుటిఎఫ్ సభ్యత్వ నమోదు పూర్తయినట్లు యుటిఎఫ్ మండల అధ్యక్షులు టీవీ నరసింహారావు తెలిపారు. రెండవ రోజు శనివారం రేణింగవరం నుండి ప్రారంభించి జాగర్లమూడివారిపాలెంతో ముగించినట్లు తెలిపారు. దీంతో మండలం మొత్తం యుటిఎఫ్ సభ్యత్వం పూర్తయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల కోశాధికారి రవిచంద్రబాబు, అధ్యక్షులు టీవీ నరసింహారావు, వి ఏడుకొండలు, బి సుబ్బారావు, షేక్ ఫిరోజ్, లక్ష్మీ శ్రీనివాసరావు, శేషగిరి పాల్గొన్నారు.

సినీ హీరోయిన్ హనీరోజ్ సందడి

మార్కాపురంలో లక్కీ షాపింగ్ మాల్ ప్రారంభం

ప్రజాశక్తి-మార్కాపురం

పట్టణంలోని కళా శాల రోడ్డులో అతిపెద్ద 'లక్కీ షాపింగ్ మాల్' శనివారం ప్రారంభమైంది. సినిమా హీరోయిన్ హనీరోజ్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం వైభవంగా జరిగింది. రాష్ట్రంలో లక్కీ షాపింగ్ మాల్ నాణ్యమైన, మన్నికైన వస్త్రాలకు మారుపేరుగా నిలిచి మార్కాపురంలో తాజాగా 9వ బ్రాంచిగా వ్యాపారం ప్రారంభమైంది. హీరోయిన్ హనీరోజ్ ఓ పాటకు డ్యాన్స్ చేసి అందరినీ ఆకట్టుకున్నారు. ప్రారంభోత్సవంలో రాష్ట్ర మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌తో పాటు మార్కాపురం, గిద్దలూరు ఎమ్మెల్యేలు కుందురు నాగార్జునరెడ్డి, అన్నా వెంకటరాంబాబు పాల్గొన్నారు. పలు విభాగాలను ప్రారంభించారు. వేడుకలో మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీక్రిష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు షేక్ ఇస్మాయిల్; సిహెచ్ అంజమ్మ శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి, కాలుష్య నియంత్రణ మండలి రాష్ట్ర బోర్డు మెంబర్ వెన్నా హనుమారెడ్డి, తర్లుపాడు జడ్‌పిటిసి వెన్నా ఇందిర, శ్రీశైలం ట్రస్ట్‌బోర్డు మెంబర్ డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ, వైసిపి రాష్ట్ర సహాయ కార్యదర్శి డాక్టర్ మీర్జా షంషీర్ అలిబేగ్, పిఎల్‌పి యాదవ్, కుందురు కృష్ణమోహన్‌రెడ్డి పాల్గొన్నారు.



షాపింగ్‌మాల్‌లో హనీరోజ్



మాట్లాడుతున్న మంత్రి సురేష్